PRGI Reg No -"APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 92, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శుక్రవారం - 22 - మే - 2026 , వెల రూ.5/-

## ఇక బయోమెట్రిక్ అక్కర్లేదు.. రేషన్ పంపిణీపై మంత్రి నాదెండ్ల కీలక ప్రకటన



- ఏపీలో రేషన్ పంపిణీకి డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) విధానం అమలు
- విజయవాడ, విశాఖపట్నంలలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం
- ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు సన్నబియ్యం బదులు స్టీమ్డ్ రైస్
- 2 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం కొనుగోలుకు కేంద్రం అంగీకారం
- మిలటరీ క్యాంటీన్లలో అరకు కాఫీ విక్రయానికి ఎన్‌సీసీఎఫ్ ఆమోదం

2 లో

**అమరావతి :**

ఏపీలో రేషన్ పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టనుంది. ఇప్పటివరకు ఉన్న విధానానికి భిన్నంగా, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) ద్వారా సరుకులు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

## టీడీపీ మహానాడులో ఏపీ, తెలంగాణతో పాటు.. అండమాన్ కు సంబంధించిన తీర్మానం: సోమిరెడ్డి

- మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ముగిసిన మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం
- మహానాడులో 19 రాజకీయ, ఆర్థిక, సామాజిక తీర్మానాలను ప్రవేశపెట్టాలని నిర్ణయం
- కూటమి ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారన్న సోమిరెడ్డి




2 లో

## 'మ్యాజిక్ డ్రెయిన్స్ 'ని మరిన్ని గ్రామాల్లో నిర్మించాలి




- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖతో సమీక్షలో పవన్
- పంచాయతీ భూములు, పోరంబోకు స్థలాలు, శ్మశాన వాటికలను సర్వే చేయండి
- ఉపాధి హామీ పనులను మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలి
- 'పల్లెపండుగ' రెండో దశలో 3,580 కిలోమీటర్ల రహదారులు నిర్మాణం

# దేశానికే ఆదర్శంగా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ తీర్చిదిద్దుతాం

## బెస్ట్ మోడల్ ఆఫ్ పబ్లిక్ స్కూల్ ఎడ్యుకేషన్ తన లక్ష్యం

- నూరుశాతం ఎన్‌రోల్‌మెంట్ పై అధికారులు దృష్టిసారించాలి
- ప్రభుత్వ పాఠశాల పిల్లలను సొంత బిడ్డల్లా భావించి పనిచేయాలి
- ప్రభుత్వ స్కూళ్లలో కనీస మౌలిక సదుపాయాల కోసం స్టార్ రేటింగ్
- డీఈవోలు, ఏపీసీలతో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ సమావేశం



**అమరావతి :**

"దేశానికే ఆదర్శంగా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ ఉండాలన్నది నా ధ్యేయం. అందుకు అనుగుణంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దేందుకు కృతనిశ్చయంతో ఉన్నాను. అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ బోధనా పద్ధతులపై అధ్యయనానికి ఉపాధ్యాయులను విదేశాలకు పంపుతున్నాం. అక్కడ వారు తెలుసుకున్న మంచి బోధనా పద్ధతులను రాష్ట్రంలో అమలు చేస్తాం" అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అమరావతి సచివాలయంలో రాష్ట్రవ్యాప్తంగా డీఈవోలు, ఏపీసీలతో(అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్) మంత్రి సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, క్వాలిటీ మెరుగుపర్చకపోతే నష్టపోయేది పిల్లలే అన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ ఓపెన్ మార్కెట్ తో పోటీపడాలన్నారు. ఇందుకోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు - మిగతా 2 లో

# ఏడాది తర్వాత మళ్లీ కలవనున్న మోదీ, ట్రంప్..

- ఫ్రాన్స్‌లో జరగనున్న జీ7 సదస్సుకు ప్రత్యేక అతిథిగా ప్రధాని మోదీకి ఆహ్వానం
- ఏడాది తర్వాత మళ్లీ డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం
- గతేడాది భారత్-పాక్ కాల్పుల విరమణ క్రెడిట్‌పై ఇరు నేతల మధ్య పెరిగిన దూరం
- నోబెల్ శాంతి బహుమతి కోసమే ట్రంప్ వ్యాఖ్యలు చేశారని అప్పట్లో విమర్శలు
- ఈ భేటీతోనైనా వాణిజ్య సంబంధాలు మెరుగుపడతాయో లేదోనని ఆసక్తి




**ఢిల్లీ :**

ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర ఆసక్తి రేకెత్తించే అతికొద్ది సమావేశాల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ల భేటీ ఒకటి. గతేడాది వారిద్దరి మధ్య తలెత్తిన విభేదాల తర్వాత ఇప్పుడు మళ్లీ వారిద్దరూ ముఖాముఖి కలుసుకునే అవకాశం కనిపిస్తోంది. ఫ్రాన్స్‌లో వచ్చే నెలలో జరగనున్న జీ7 శిఖరాగ్ర సదస్సు - మిగతా 2 లో

## అద్భుతమైన విషయాన్ని కనిపెట్టిన చంద్రయాన్ ల్యాండర్.. సీక్రెట్‌గా ఉంచిన ఇస్రో!

- మిషన్ చివర్లో అరమీటర్ పైకి లేచిన ల్యాండర్
- రాకెట్ మంటల ధాటికి కొట్టుకుపోయిన చందమామ పైపొర
- చంద్రుడిపై నేల పొరలుగా ఉందని అంచనా
- మూన్ బేస్ నిర్మాణానికి ఈ డేటా కీలకం



**ఢిల్లీ :**

భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 మిషన్ ముగిసినా సరికొత్త అద్భుతాలను బయటపెడుతూనే ఉంది. 'శివశక్తి పాయింట్' వద్ద విక్రమ్ ల్యాండర్ చేసిన ఒక చిన్న ప్రయోగం ఇప్పుడు శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరుస్తోంది.

## 'వర్క్ ఫ్రమ్ హోమ్' అని చెప్పి- తెల్లవారుజామున 8వేలమందిని తీసేసిన 'మెటా'




- మెటా, లింక్డ్ ఇన్ సంస్థల్లో భారీగా ఉద్యోగ కోతలు
- సింగపూర్ హబ్‌లోని ఉద్యోగులకు తెల్లవారుజామున 4 గంటలకే మెయిల్స్ పంపిన మెటా
- అనంతరం మిగతా దేశాల్లోని వారికి మెయిల్స్
- 600 మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించిన లింక్డ్ ఇన్

**ఢిల్లీ :**

: టెక్ దిగ్గజం 'మెటా' మరోసారి భారీ లేఆఫ్స్‌ను ప్రకటించింది. అయితే, ఈసారి ఉద్యోగులను తొలగించిన విధానం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మొత్తం వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 10శాతం అంటే సుమారు 8వేల మంది - మిగతా 2 లో

# మధ్యాహ్నం వేళ ప్రయాణాలు మానుకోండి

## : ఎండల దృష్ట్యా ప్రజలకు సీఎం సూచన

- తెలంగాణలో రోజురోజుకూ ముదురుతున్న ఎండలు
- అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటు లో ఉంచాలన్న సీఎం
- వడదెబ్బకు గురైన వారికి తక్షణ వైద్యం అందించేలా వైద్య సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని ఆదేశం



**హైదరాబాద్ :**

తెలంగాణలో రోజురోజుకూ ముదురుతున్న ఎండల తీవ్రత, వడగాడ్పులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేశారు. ముఖ్యం గా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణో గ్రతలు నమోదవుతున్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సీఎం స్పందించారు. జిల్లాల్లో మారుతున్న పరిస్థితులను - మిగతా 2 లో

## విద్యారంగ పెట్టుబడులకు ఎఫ్ ఆర్ బీఎం మినహాయింపు ఇవ్వండి : నిర్మలమ్మకు భట్టి రిక్వెస్ట్



2 లో

- రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్ర ఆర్థిక మంత్రితో భట్టి చర్చ
- ఎస్ ఏఎస్ సీఐ కింద రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- యంగ్ ఇండియా స్కూల్స్ గురించి కేంద్రమంత్రికి వివరణ

**హైదరాబాద్ :**

: ఢిల్లీలో పర్యటిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్రమంత్రితో చర్చించారు. ఆపై ఎస్ ఏఎస్ సీఐ కింద రాష్ట్రానికి అదనంగా రూ.5 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## తమిళ రాజకీయాల్లో కీలక పరిణామాలు.. విజయ్ కేబినెట్‌లో చేరనున్న వీసీకే?



- విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వంలో చేరే అంశంపై వీసీకే సానుకూలత
- ఏఐఏడీఎంకే రెబల్స్‌ను కేబినెట్‌లోకి తీసుకోబోమని టీవీకే స్పష్టమైన హామీ
- మంత్రి పదవులపై వీసీకేలో మొదలైన అంతర్గత చర్చలు
- అధికారంలో భాగస్వామ్యం తమ చిరకాల రాజకీయ ఆకాంక్ష అని తెలిపిన తిరుమావళవన్

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వంలో చేరేందుకు విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) సుముఖత వ్యక్తం చేసింది. మంత్రివర్గంలో చేరాలంటూ టీవీకే నుంచి మరోసారి అందిన ఆహ్వానంపై తమ పార్టీలో చర్చిస్తామని వీసీకే అధ్యక్షుడు థోల్ తిరుమావళవన్ ఈ రోజు సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ పరిణామంతో త్వరలోనే విజయ్ కేబినెట్‌లో వీసీకేకు చోటు - మిగతా 2 లో

## దళిత ద్రోహి జగన్. జగన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి..

### జగన్ దళితులను ఓటు బ్యాంకుగానే చూశారు...

### దళిత రైతులకు బేడీలు వేయించిన జగన్...

### టిడిపి రాష్ట్ర కార్యా నిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్



అమరావతి మే 21, రాష్ట్రంలో వైసిపి ఐదేళ్ల పాలనలో దళితులకు జగన్ నరకం చూపించారని. దళితులను వేధించి హింసించిన దళిత ద్రోహి జగన్ అని. జగన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్ హయంలో దళితులపై దాడులు విపరీతంగా జరిగాయని ఆయన విమర్శించారు కాకినాడలో మైనింగ్ దొంగ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యం అతి కిరాతంగా హత్య చేసి మృతదేహాన్ని డెలివరీ చేశారని. సుబ్రమణ్యం హత్యతో అనంత బాబు భార్య పాత్ర ఉందని ఆయన విమర్శించారు మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను వేధించి హింసించి దాడి చేసి పిచ్చివాడిని ముద్ర వేసి చనిపోయేలా చేశారని ఆయన విమర్శించారు పులివెందులలో దళిత మహిళా నాగమ్మ పై హత్యాచారం చేసి హత్య చేశారని ఆయన విమర్శించారు మద్యం ధరలను ప్రశ్నించినందుకు ఓం ప్రకాష్ అనే యువకుడున్ని ఆత్మహత్య గా చిత్రీకరించారని ఆయన విమర్శించారు మంగళగిరి మండలం కృష్ణాయ పాలెంకు చెందిన 9మంది దళిత రైతులను అన్యాయంగా దళిత రైతులకు చేతులకు బేడీలు వేసి గుంటూరు జైలుకు పంపారని ఆయన మండిపడ్డారు జగన్ దళితులను ఓటు బ్యాంకు గానే చూశారని ఆయన విమర్శించారు రాష్ట్రంలో గత ఐదేళ్లలో దళితులు బిక్కుబిక్కుమంటూ బ్రతికారని. నాడు దళితులపై దాడులు దౌర్జన్యాలు అఘాయిత్యాలు నిత్యకృత్యమయ్యేయాని దళిత డ్రైవర్ సుబ్రమణ్యం నుంచి డాక్టర్ సుధాకర్ వరకు ఎంతో మంది దళితులను వైసిపి బలి తీసుకుందని ఆయన విమర్శించారు రాష్ట్రంలో జగన్ హయాంలో ఐదేళ్లలో 32 మంది దళితులను అతి దారుణంగా చంపేశారని, వందలాదిమంది దళితులపై దాడులు శిరోమండలాలు దౌర్జన్యాలు జరిగాయని విమర్శించారు జగన్ పాలనలో ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చాక దళితులపై దా విపరీతంగా పెరిగాయాని, ఎస్సీ ఎస్టీలకు చెందిన సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారని. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో దళిత యువకుడుపై అమనవీయ ఘటన జరిగిన బాధ్యులైన వారిపై చర్యలు తీసుకో లేదని ఆయన విమర్శించారు కంచకచర్లలో కాంద్ర శ్యామ్ కుమార్ పై, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఆరుగురు వ్యక్తులు వేసిన దుష్టకం పట్ల ఆనాడు వైసివి దళిత మంత్రులు ఎమ్మెల్యేలు నోరు తెరవలేదని ఆయన విమర్శించారు నేడు రాష్ట్రం లో కూటమి పాలనలో దళితులు స్వేచ్ఛగా ఆనందంగా బ్రతుకుతున్నారని. దళితులకు గౌరవం ఇస్తూ.వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని పాతర్లరమేష్ కొనియాడారు

## చంద్రుపట్ల గ్రామంలో పీఎండిఎస్ కిట్లను పంపిణి



విస్సన్నపేట : నేటి శుభోదయ (ప్రతినిధి కమలాకర్):విస్సన్నపేట మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో పీఎండిఎస్ కిట్లను వ్యవసాయ శాఖ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామంలోని రైతులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏడిఏకే శశికళ మాట్లాడుతూ ఎంపిడియస్ అంటే రుతుపవనాలకు ముందు చేసే పొడి విత్తనాలు పొడి నేలలో 20 నుండి 40 రకాల దేశీయ విత్తనాలను కలిపి నెలలో విత్తటమని ఇలా చేయటం వలన వర్షం పడిన సమయంలో భూమిలో ఉన్న పొడి విత్తనాలు వానకు తడిసి మొలకెత్తుతాయి అని తెలియజేశారు ఎల్నినో ప్రభావం వలన ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు బలహీన పడి సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో మరి తక్కువ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ సూచిస్తున్నారు కావున రైతులు ఉన్న నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకొని నారుమడి పద్ధతి బదులుగా వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేసుకోవాలని అలాగే తక్కువ కాలపరిమితి వంగడాలైన ఎంటియు 1224,ఎంటియు1282 రకాలను మరియు మధ్యస్థ కాలపరిమితి వంగడాలైన బిపిటి 5204,ఎమ్టియు 1262,ఎంటియు1318 రకాలను సాగు చేసుకోవాలని ఏడిఏ సూచించారుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మీ,ఏఈఓ ఉషారాణి,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనివాసరావు,నాగలక్ష్మి రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధి కోసం మోడీ తీసుకునే నిర్ణయాన్ని రాహుల్ ఆర్థిక తుఫాన్ అని పేర్కొనడం విడ్డూరం


### - బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



మార్కాపురం, నేటి శుభోదయ ::: పశ్చిమాసియాలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా దేశ ప్రజలను మేల్కొలిపి, దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ పొదుపు చర్యలు తీసుకోవాలని పిలుపునిస్తే, దాన్ని భూతద్దంలో చూపిస్తూ దేశంలో "ఆర్థిక తుఫాన్" రాబోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొనడం విడ్డూరంగా ఉందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆయనపై తీవ్రంగా ధ్వజమెత్తారు.దేశం ఆర్థికంగా ఎదుగుతుంటే కాంగ్రెస్ నేతలకు మాత్రం ప్రతిసారీ 'తుఫాన్'లే కనిపిస్తున్నాయని,ప్రజలు మాత్రం మోదీ నాయకత్వంలో అభివృద్ధి గాలిని ఆస్వాదిస్తున్నారని అన్నారు. దేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతుంటే కాంగ్రెస్‌కు మాత్రం ఇంకా కలల్లోనే సంక్షోభాలు కనిపిస్తున్నాయని సెటైర్ వేశారు. రాహుల్ వ్యాఖ్యలు ప్రజల్లో లేని భయాందోళనలు సృష్టించే ప్రయత్నమేనని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ఒత్తిడులు, యుద్ధ పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఆర్థికంగా బలంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రపంచంలో వేగంగా పెరిగిన అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటిగా నిలవడం కేంద్ర ప్రభుత్వ సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇది ఓర్చుకోలేక దేశ ప్రజల్లో అశాంతి సృష్టించే విధంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు నిరాధార ఆరోపణలతో దేశ ప్రతిష్టను దెబ్బతీయాలని ప్రయత్నించడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అవినీతి, ఆర్థిక అక్రమాలు దేశాన్ని వెనక్కి నెట్టాయని, నేడు మోదీ ప్రభుత్వం పారదర్శక పాలనతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. పేదల సంక్షేమం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం, మహిళా సాధికారత వంటి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని నమ్మే పరిస్థితిలో లేరని, మోదీ నాయకత్వంలో దేశ భవిష్యత్తుపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

## ఇందిరా నగర్ మసీదులో ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ ముగింపు

### – ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల అందజేత




ఖమ్మం, నేటి శుభోదయ ::: గడిచిన నెల రోజులపాటు నగరంలోని ఇందిరానగర్ (ఏక్ మినార్) మసీదులో నిర్వహించిన ఇస్లాం వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఇందులో విద్యార్థులకు వజూ, నమాజ్ పద్ధతులను ఆచరణాత్మకంగా నేర్పి, అందులో చదివే సూరాలను కంఠస్థం చేయించారు. ఈ సందర్భంగా మసీదు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో వేసవి శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. మొదటి బహుమతి దక్కించుకున్న ఎస్కె. అర్షాన్ కు సైకిల్ అందజేయగా, రెండో బహుమతి ఎస్కె. అర్ఫాన్ కు రూ. 2 వేలు నగదు, మూడు, నాలుగు బహుమతుల కింద సాద్ అమీన్, ఆఖిబ్ లకు రూ. 1000ల నగదు అందజేశారు. వేసవి శిబిరం లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మసీదు కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏక్ మినార్ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ అలీ, ఉపాధ్యక్షుడు యాఖుబ్ పాష, కార్యదర్శి గౌసుద్దీన్, ఇమామ్ – ఖతీబ్ హాఫిజ్ మహ్మద్ అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తాప శక్తితో పనిచేసే హైడ్రోజన్ కంప్రెసర్లపై పరిశోధనకు కాకుమాను జయప్రకాష్ కు డాక్టరేట్

### – ప్రదానం చేసిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాలికట్




ఒంగోలు,కాలికట్, నేటి శుభోదయ ::: నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాలికట్ లోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, ఒంగోలుకు చెందిన డా. కాకుమాను సువర్ణ జయ ప్రకాశ్ కు "తాప శక్తితో పనిచేసే మెటల్ హైడ్రైడ్ ఆధారిత హైడ్రోజన్ కంప్రెసర్ల అభివృద్ధి మరియు పనితీరు పరిశీలనలు" అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్డీ) పట్టాను ప్రదానం చేసింది.ఈ డాక్టరల్ పరిశోధన వినోద్ కుమార్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. ఆయన నిట్ కాలికట్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. పీహెచ్‌డీ వైవా-వోస్ మరియు ఓపెన్ డిఫెన్స్ 20 మే 2026న విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా బాహ్య పరీక్షకులుగా రామ్ గోపాల్‌శ్రీ హాజరయ్యారు.ఈ పరిశోధన తాప శక్తితో పనిచేసే మెటల్ హైడ్రైడ్ హైడ్రోజన్ కంప్రెసర్ల అభివృద్ధి మరియు పనితీరు విశ్లేషణపై కేంద్రీకృతమై ఉంది. ఇది హైడ్రోజన్ కంప్రెషన్ రంగంలో శక్తి-సమర్థవంతమైన మరియు పర్యావరణ హిత సాంకేతికతగా ఎదుగుతోంది. సంప్రదాయ యాంత్రిక హైడ్రోజన్ కంప్రెషన్ విధానాలకు బదులుగా మరింత సురక్షితమైన మరియు స్థిరమైన ప్రత్యామ్నాయాలను అన్వేషించడం ద్వారా పరిశోధన శుభ్రమైన శక్తి వ్యవస్థల అభివృద్ధికి దోహదపడుతోంది.ఈ పరిశోధనలో మెటల్ హైడ్రైడ్ పదార్థాలు, ఉష్ణ నిర్వహణ పద్ధతులు, హైడ్రోజన్ శోషణ-విసర్జన లక్షణాలు, పీడన పెంపు ప్రవర్తన, మరియు కంప్రెసర్ పనితీరు మెరుగుదలపై విశ్లేషణాత్మక మరియు ప్రయోగాత్మక అధ్యయనాలు నిర్వహించబడ్డాయి. ఈ పరిశోధన ఫలితాలు భవిష్యత్తులో హైడ్రోజన్ నిల్వ, రవాణా, మరియు పునరుత్పాదక శక్తి సమన్వయంలో కొత్త అభివృద్ధులకు తోడ్పడతాయని భావిస్తున్నారు.ఈ పరిశోధన ప్రపంచ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎస్ డి జి 7, ఎస్ డి జి 9, ఎస్ డి జి 12, ఎస్ డి జి 13) కు అనుగుణంగా ఉండి, గ్రీన్ హైడ్రోజన్ సాంకేతికతలు మరియు తక్కువ కార్బన్ శక్తి వ్యవస్థల వైపు మార్పును ప్రోత్సహిస్తుంది.డా. కె. ఎస్. జయ ప్రకాశ్ గారు తన డాక్టరల్ పరిశోధన సమయంలో హైడ్రోజన్ ఎనర్జీ రంగానికి సంబంధించిన అనేక అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధనా పత్రాలు కూడా ప్రచురించారు.మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, నిట్ కాలికట్, డా. కె. ఎస్. జయ ప్రకాశ్ గారిని ఈ విశిష్ట విజయానికి అభినందిస్తూ, ఆయన భవిష్యత్ విద్యా మరియు పరిశోధనా జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.

## నవధాన్యాలను పెళటైజేషన్ పద్ధతిలో చేయాలి

### ఎం ఏ ఓ నాగమణి



రామాపురం నేటి శుభోదయ దినపత్రిక మే,21: రామాపురం మండలం గ్రామంలోని రైతులకు నవధాన్యాలను పేలటైజేషన్ పద్ధతిలో చేసుకొని విత్తుకోవాలని తెలియజేశారు ముఖ్యంగా ఎండ తీవ్రత తట్టుకుని పండే పంటలు కంది ఆముదం అనప గోరుచిక్కుడు వేసుకోవాలని అలాగే జీవవైవిధ్య పంటలు వేసుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్క విత్తనాన్ని పేలటైజేషన్ చేయాలని ఇలా చేసిన విత్తనాలు ఆరు నెలల కాలం నిలువ ఉంటాయని తెలియజేశారు ఇవి మన కరువును నివారించే పంటలు వేయడం వల్ల భూమి 365 రోజులు కప్పి ఉంచబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ ఇప్పుడున్న అధిక ఉష్ణోగ్రతలు ఇంకా ఎక్కువ అయిపోతున్నాయి కాబట్టి విత్తన గుళికలు తయారు చేసుకుని భూమిలో లైన్ షోయింగ్ పద్ధతిలో వేసుకుంటే వచ్చే ఖరీఫ్ లో లైన్ షోయింగ్ మధ్యలో ప్రధాన పంట వేసుకోవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతు సేవ కేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడిఉంది

### రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి నేటి శుభోదయ దినపత్రిక మే,21:అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలం తెట్టు హరిజనవాడలో గురువారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం వద్ద గత వైసీపీ ప్రభుత్వం హయాంలో అవమానాలకు గురై ఆత్మహత్యకు ప్రేరేపింపబడి మరణించిన సుధాకర్ , డ్రైవర్ సుబ్రహ్మణ్యం గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు నియోజకవర్గ పరిశీలకులు దినేష్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ స్థానిక టీడీపీ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నల్ల బ్యాడ్జీలు ధరించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో దళితులు, బలహీన వర్గాలు తీవ్ర అన్యాయాలకు గురయ్యాయని, ప్రజాస్వామ్య హక్కులు కాలరాయబడ్డాయని విమర్శించారు. డాక్టర్ సుధాకర్ గారి ఘటన రాష్ట్ర ప్రజలను కలచివేసిందని, అధికార అహంకారానికి అది నిదర్శనమని పేర్కొన్నారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, దళితుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. యువనేత నారా లోకేష్ యువత, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక పాలన అందిస్తున్నారని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి వర్గానికీ సమాన న్యాయం అందే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, గతంలో జరిగిన అన్యాయాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ప్రజలు ఇకపై అరాచక పాలనకు తావులేకుండా అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కలిగిన పాలనకు అండగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు.

## గంగిరెడ్డి దసదిన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి నేటి శుభోదయ దినపత్రిక మే,21:మండలంలోని మద్దిరేవుల గ్రామం రెడ్డివారిపల్లె కు చెందిన సిద్దారెడ్డి గంగిరెడ్డి దస్ దిన్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి లు హాజరై గంగిరెడ్డి చిత్రపటానికి శ్రద్దాంజలి ఘటించి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వీరితో పాటు ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, అశోక్ రెడ్డి,శివమాల్ రెడ్డి, నాగిరెడ్డి,వెంకట్రామి రెడ్డి, చిన్నప్ప, హరినాద రెడ్డి, విశ్వనాథ రెడ్డి పలువురు గంగిరెడ్డి చిత్రపటానికి శ్రద్దాంజలి గట్టించి నివాళులు అర్పించారు.గంగిరెడ్డి చిత్రపటానికి శ్రద్దాంజలి గట్టించి మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి

## నేనున్నా, చికిత్సలో ఉన్న స్వాతిని ఫోన్ లో పరామర్శించిన ఎంపీ


### - కొద్ది రోజుల క్రితం ఏలూరు ఎంపీను ఆశ్రయించిన ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తురాలు

### - ఆర్థిక సాయం చేయటంతో పాటు, వైద్య సహాయం చేస్తానని మాటిచ్చిన ఎంపీ

### - ఇచ్చిన మాట ప్రకారం ఆసుపత్రిలో చేర్పించి ప్రత్యేక ఆహారం అందించే ఏర్పాటు



ఏలూరు, నేటి శుభోదయ ::: తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న నూజివీడు మండలం 'పొలసానిపల్లి' గ్రామానికి చెందిన తల్లీ తండ్రి లేని 25 సంవత్సరాల స్వాతి అనే యువతి కొద్ది రోజుల క్రితం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఆయన నివాసంలో కలిసి, తన ఆరోగ్య సమస్యను, వైద్యం చేయించుకోవడానికి కూడా డబ్బులేని పరిస్థితిని వివరించగా, ఆమె పరిస్థితిని చూసి ఎంపీ చలించి అప్పటికప్పుడు తక్షణ ఆర్థిక సహాయంగా 20 వేల రూపాయలు అందించడమే కాకుండా ఆమెకి మెరుగైన వైద్యం అందించే ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ వార్తలు అన్ని మీడియాలలో వచ్చాయి. అయితే అక్కడితో వదిలి పెట్టేయకుండా, తర్వాతి రోజే ఆ యువతిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. హామీ ఇచ్చిన ప్రకారం ఆమె వైద్యంపై ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందేట్లు చూస్తున్నారు. అంతేకాదు తన ఆఫీసు సిబ్బంది ద్వారా ఆమెకు ప్రతిరోజూ ప్రత్యేక పౌష్టిక ఆహారం అందిస్తున్నారు. హామీ ఇచ్చినట్లుగానే మూడు చక్రాల వాహనాన్ని కూడా కేవలం మూడు రోజుల్లోనే అందించారు. అక్కడితో ఆగకుండా, ఆమె కోలుకునే వరకూ ప్రతి రోజూ వెళ్లి ఆమె యోగ క్షేమాలు



తెలుసుకుని చెప్పాలని, ఆమెకు ఏ అవసరం, ఏ ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని తన సిబ్బందిని ఆదేశించారు. ఆమె కోలుకునే వరకూ అండగా ఉంటానని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. తాజాగా గురువారం మధ్యాహ్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతితో వీడియో కాల్ ద్వారా మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వ్యాధి పూర్తిగా తగ్గేవరకూ చికిత్స చేయించుకోవాలని చెప్పిన ఎంపీ, ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని, వైద్యం చివరి వరకూ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గతంలో తీవ్ర ఆయాసంతో మాట్లాడటానికి కూడా ఇబ్బంది పడగా ప్రస్తుతం ఆయాసం, ఊపిరితిత్తులలో చేరిన నెమ్ము తీవ్రత కొంత తగ్గిందని చెప్పిన యువతి, ఎంపీ కి ఫోన్ లోనే కృతజ్ఞతలు తెలియచేసింది.

## నంద్యాల నుంచి తిరుపతి వైపు వెళ్ళు భక్తులకు శుభ వార్త



నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా నుంచి తిరుపతి వైపు వెళ్ళు రైలు ప్రయాణికులకు, శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులకు, దక్షిణ మధ్య రైల్వే శాఖ శుభవార్త తెలిపినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. నంద్యాల మీదుగా తిరుపతికి సమ్మర్ స్పెషల్ వీక్లీ ట్రైన్ ను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు నడుపనున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తిరుపతి నుంచి చర్లపల్లికి కడప, ఎర్రగుంట్ల, నంద్యాల, నడికుడి మీదుగా వారంతపు ఎక్స్ ప్రెస్ ట్రైన్ ను 17443 ను 28 వ తేదీ నడుపనున్నారని.తిరుగు ప్రయాణంలో 17444 నెంబరు ట్రైన్ ను చర్లపల్లి నుంచి నడికుడి, నంద్యాల మీదుగా ఎర్రగుంట్ల , కడప మీదుగా తిరుపతి కి 29 వ తేదీ రెండు ట్రిప్పులు నడుప నున్నారని,ఈ ట్రైన్ తిరుపతి లో సాయంత్రం 4:30 గంటలకు ప్రారంభం అయ్యి నంద్యాల కు రాత్రి 9:00 గంటలకు చేరుకొని చర్లపల్లి కి మరుసటి రోజు ఉదయం 8:30 కి చేరుకుంటుంది,తిరుగు ప్రయాణం లో చర్లపల్లి లో సాయంత్రం 4:20 కి ప్రారంభించి నంద్యాలకు అర్ధరాత్రి 12:00 గంటలకు చేరుకొని మరుసటి రోజు ఉదయం 7:30 కి తిరుపతి చేరుకుంటుందని. నంద్యాల జిల్లా ప్రజలు, రైలు ప్రయాణికులు ఈ రైలును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## "జనసేన బలోపేతం అవడం అంటే జనం బలపడడమే..

### తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్"



తాడేపల్లిగూడెం మే 21 (అవినాష్ మారంపూడి నేటి,- శుభోదయ):;; ప్రజల కోసం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం కోసం వచ్చిన జనసేన పార్టీ బలపడడం అంటే జనం బలపడడమేనని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేట లో బుధవారం రాత్రి నిర్వహించిన జనసేన చేరికల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పారావుపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మాదేపల్లి నాగరాజు, కొండపల్లి ఈశ్వరరావు, మాదేపల్లి రంగారావు, మాదేపల్లి సూర్యనారాయణ, మాదేపల్లి శ్రీనివాస్, ఆరేపల్లి శ్రీను, కట్ట అన్నవరం, ఖండవల్లి శ్రీనివాసు, షేక్ అలీ సాహెబ్, వెంప వీరయ్య తదితరులు 100 మంది, వెంకట్రావు పాలెం నుంచి మాదాసు సురేష్ ఆధ్వర్యంలో 50 మంది జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నూతనంగా పార్టీలోకి చేరుతున్న వారికి జనసేన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కుల మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేసే పార్టీని ఎండగట్టాలని, దేశ సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న కూటమి సర్కార్కు మరొకసారి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ముఖ్యంగా ఎస్సీ కులం అంటే నమ్మకమైన కులమని గతంలో ఎస్సీలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని తమకు కాంగ్రెస్ వెన్నంటి ఉందని నమ్మకంతో నేటికీ ఎస్సీ సామాజిక వర్గం కాంగ్రెస్ వెనకాల ఉందని పిల్ల కాంగ్రెస్ అని చెప్పుకుని వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ ఎస్సీలకు వచ్చే నిధులను కూడా దారి మళ్లించి వారికి అన్యాయం చేసిందని మండిపడ్డారు. 2019 నుంచి జనసేనలో తన వెంట నడిచిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని ఆయన స్పష్టం చేస్తూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్ అధ్యక్షత వహించగా నాయకులు పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు గంధం ఏడుకొండలు, మాజీ ఉపసర్పంచ్ నార్పరెడ్డి దొరబాబు, సొసైటీ అధ్యక్షుడు సిద్ధ వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల పట్టణంలో మండువేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ కూటమి ప్రభుత్వంలోని పాలకులు అధికారులు తాగునీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న చల్లా రామయ్య




బాపట్ల నేటి శుభోదయమే 21:గురువారం బాపట్ల పట్టణంలో చీలు రోడ్ సెంటర్లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు మరియు సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య మాట్లాడుతూ బాపట్ల జిల్లా హెడ్ క్వార్టర్ అయినా బాపట్ల పట్టణంలో ఉన్న ప్రజలు శ్రామికులు బస్టాండ్లో రైల్వే స్టేషన్లలో ఆటోలు రిక్షా బండ్లు మరియు తోపుడు బండ్లపై వ్యాపారాలు చేసేవారు ఈ మండుతున్న వేసవి ఎండల్లో దాహార్తిని తీర్చుకోవడానికి చలివేంద్రాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ ఇక్కడ పట్టణంలో ఏ చలి వేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయలేదని అన్నారు. మరియు జిల్లా కలెక్టర్ గారు ఎమ్మెల్యే గారు ఎంపీ గారు మరియు స్థానిక మున్సిపల్ కమిషనర్ గారు కలిసి ప్రజల కోసం వారి దాహార్తిని తీర్చడానికి వెంటనే చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా చల్లా రామయ్య మీడియాతో మాట్లాడారు.

# ఎల్ నినో భారీ నుంచి వ్యవసాయం గట్టేకేదెలా

**– పర్యావరణ పరిరక్షణ మాత్రమే రైతాంగానికి శ్రీ రామ రక్షగా మారుతుందా – రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు మందడపు సుధాకర్**

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎరువులు రసాయనాలతోభూమి నిస్సారంగా మారితే భవిష్యత్ ఎలా అని రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు మందడపు సుధాకర్ ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. అధిక దిగుబడులు కోసం హైబ్రిడ్ రకాలతో మనలో ఇమ్యూనిటీ లెవెల్స్ తగ్గడం లేదా, హైబ్రిడ్ విత్తనాలు సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా, భూమి నిస్సారంగా ఉంటే పంటలు పండించేది ఎలా? అని తెలిపారు. సుస్థిర వ్యవసాయానికి భూమి పరిరక్షణే శ్రీ రామ రక్ష, రైతు సోదరులకు నమస్కారం. హరిత విప్లవం మన దేశ వ్యవసాయ రంగంలో అనేక సవాళ్లను అధిగమించి ఆహార కొరత లేకుండా మార్చింది,కానీ వెలుగు వెనుక చీకటిలా అధిక దిగుబడులు కోసం ప్రకృతి విరుద్ధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హైబ్రిడ్ విత్తనాలు పంట ఉత్పత్తులు పెరిగినా అనేక సవాళ్లు తెచ్చింది. అధిక దిగుబడులు ఇచ్చే హైబ్రిడ్ విత్తనాలు సాంకేతిక పరిజ్ఞానం ఎంత ఉన్నా బూడిదలో పోసిన పన్నీరు లా నిస్సారంగా మారిన భూమిలో రానున్న రోజుల్లో సాగు సవాల్ గా మారనుంది.రైతు సోదరులారా మనకు ప్రాణం ఉన్న విషయం శ్వాస ఉంటేనే ప్రాణం ఉన్నట్లుమరీ మన పొలంలో మట్టికి ప్రాణం ఉన్నట్లు మీకు తెలుసామన పొలములో మట్టికి ప్రాణం ఉందన్న విషయం ఎలా తెలుస్తుంది అంటే తొలకరి వర్షం కురిసినపుడు పొలానికి నీళు పెట్టినపుడు మట్టి వాసన వస్తుంది.ఎవరి పొలములో మట్టి వాసన రాదో ఆ పొలంలో భూమి నిస్సారంగా మారినట్లు అవుతోంది అని తెలిపారు. కూర్చున్న కొమ్మ నరుకున్నట్లు, విచ్చల విడిగా రసాయనాలు ఎరువులు వాడటం వల్ల భూమి కాలుష్యం బారిన పడి ఆ భూమి నిస్సారంగా మారి భవిష్యత్ లో ఆ రైతన్నకు ఎంతో వేదనగా మారుతుంది. జియో పాలిటిక్స్ వ్యవసాయం పై ప్రభావంఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం వల్ల హార్మోజ్ జల సంధిలో నౌకలు నిలిచి మన దేశంలో వ్యవసాయ రంగంలో ఎంత ప్రభావం పడిందంటే ఎరువులు కొరత, డీజిల్ ధరలు పెరగడం వల్ల దుక్కి ఖర్చులు పెరిగి ఎరువులు ధరలు పెరిగి కూలీల ఖర్చులు పెరిగి సాగు ఖర్చులు పెరిగాయి. గిట్టుబాటు ధర మార్కెట్ భరోసా కలేనా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చినా ఉచిత విద్యుత్ ఇచ్చినా సాగు నీరు ఇచ్చినా ఆరుగాలం రెక్కల కష్టం చేసే రైతులు తీరా పంటలు చేతికి అందాక మద్దతు ధర లేక మార్కెట్ భరోసా లేకపోతే ఏమి ఉపయోగం.కేంద్రం తీరుతో రైతులకు అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భరోసాగా నిలిచినా కేంద్ర ప్రభుత్వం మాత్రం పండిన పంటలో పూర్తిగా కొనుగోలు చేయకుండా ఆంక్షలు పెట్టడం, ప్రైస్ సపోర్ట్ స్కీం లో మొక్క జొన్న జొన్న లేక పోవడం, ఎరువులు కేటాయింపులు ప్రకారం ఇవ్వకుండా రైతులకు అనేక అవస్థలకు కేంద్ర ప్రభుత్వం కారణంగా మారింది. భూమి పరిరక్షణే శ్రీ రామ రక్ష. రైతు సోదరులారా సాగు చేయడానికి విత్తనాలు ఉన్నా సాగు నీరు ఉన్నా ఎరువులు ఉన్నా సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా పెట్టుబడులు ఉన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని పథకాలు పెట్టినా భూమి నిస్సారంగా మారితే భవిష్యత్ లో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడే ప్రమాదం ఉంది. పెరుగుతున్న జనాభాకు ఆహార ఉత్పత్తులు అందేలా హరిత విప్లవం బాటలు వేసినా,నేల విడిచి సాము చేసినట్లు భూమి నిస్సారంగా మారేలా మన సాగు తీరు ఉంది.ఎరువులు రసాయనాలు విచ్చల విడిగా వినియోగంతో భూమి నిస్సారంగా మారి పంట ఉత్పత్తుల్లో రసాయన క్రిమిసంహారక అవశేషాలు ప్రజారోగ్యం ప్రమాదంలో పడేసింది అని సుధాకర్ తెలిపారు. రైతులను సాగు విధానంలో చైతన్య పరిచేలా పాలకులు మారాలి.కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం



వ్యవసాయ రంగం మార్కెట్ గా మార్చారు. లాభాల కోసం భూమిని పణంగా పెడుతున్నారు. వ్యవసాయం మన దేశ జీవన విధానం, కోట్లాది మంది 65 శాతం ప్రజలకు వ్యవసాయం జీవనాధారం, కానీ పిడికెడు మంది కార్పోరేట్ కంపెనీలు కోసం హైబ్రిడ్ విత్తనాలు ఎరువులు పురుగు మందులు విచ్చల విడిగా వినియోగంతోభూమి నిస్సారంగా మారి భవిష్యత్ తరాలకు నష్టం చేస్తున్నాం అని తెలిపారు. ఎల్ నినో బారిన పడకుండా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణ ప్రజా ఉద్యమంలా సాగాలి అని తెలిపారు. భూమి నీరు గాలి కాలుష్యం బారిన పడకుండా ఉంటేనే గ్లోబల్ వార్మింగ్ ప్రభావం లేకుండా ఎల్ నినో ప్రభావం లేకుండా మన దేశ వ్యవసాయ రంగం బాగుంటుంది.వెనక్కి తిరిగి చూస్తే పశువులు పెంట పొలాలకు తోలే ఎడ్ల బండ్లు, వేప కాయ దిబ్బలు చెరిపే రోజులు,తొలకరి వాన పడితే దుక్కులు సిద్ధం చేసే అరకలు, వేసవి కాలంలో చెరువు మట్టి పొలాలకు తోలే రైతులు, అలా సాగిన వ్యవసాయంపశువులు పెంట పొలాలకు తోలే ఎడ్ల బండ్లు లేవు. ఎరువులు వచ్చాయి. మిత్ర పురుగులు ఉండేలా సాగిన దేశవాళీ వంగడాలు పోయి, హైబ్రిడ్ జీఎం విత్తనాలతో రాశి గణం కానీ మనలో ఇమ్యూనిటి లెవెల్స్ తగ్గించే పంట ఉత్పత్తులు వచ్చాయి అని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయం పోయి సాంకేతిక పరిజ్ఞానం డ్రోన్ టెక్నాలజీ వచ్చినా పంట దిగుబడులు పెరిగి ఎగుమతులు స్థాయికి దేశం ఎదిగినా,భవిష్యత్ లో సాగుకు సవాల్ గా మారుతుంది భూమి. అవును మనం భూమిని నిస్సారంగా మార్చి ఎవరి ప్రయోజనాల కోసం మన రైతులు రెక్కల కష్టం. మారాలి, మనం మారాలి. ప్రజా ఉద్యమంలా భూమిని పరిరక్షించక పోతే భవిష్యత్ తరాలకు ద్రోహం చేయడమే అవుతుంది అని తెలిపారు. ఎరువులు రసాయనాలు తగ్గించి ప్లాస్టిక్ భూతం లేకుండా జల కాలుష్యం లేకుండా, భూ మాతను పరి రక్షిస్తేనే మన వ్యవసాయం పచ్చగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు పెట్టీ రైతులకు భరోసాగా నిలిచినా, భూమి నిస్సారంగా మారితే ఎలా సుస్థిర వ్యవసాయానికి భూమి పరిరక్షణ, మద్దతు ధర, మార్కెట్ భరోసాశ్రీ రామ రక్ష రైతు సోదరులారా భూమి పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమంలా సాగుదాం అని సుధాకర్ తెలిపారు.

## రాజానగరం నియోజకవర్గంలో బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ లను, రౌడీ మూకలు, పేకాట, దొంగల ముఠాలను నిర్మూలించే విధంగా ఎమ్మెల్యే 'బత్తుల' చర్యలు..!

**– జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాజానగరం ఎమ్మెల్యే బలరామకృష్ణ..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పు గోదావరి జిల్లా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ డి. నరసింహ కిషోర్ ని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని పలు కీలకాంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గ పరిధిలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడం, ప్రజల భద్రతకు పెద్దపీట వేయడంపై చర్చించారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి విక్రయాలు, రవాణాపై ఉక్కుపాదం మోపాలని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ఎమ్మెల్యే ఎస్పీని కోరారు. దీనిపై ఎస్పీ నర సింహా కిషోర్ సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన కూడళ్లలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేయాలని కోరారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే సామాన్య ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా చర్చించారు.నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ముందుంటుందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్పీ నరసింహ కిషోర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బలరామకృష్ణతో రాజానగరం జనసేన సీనియర్ నాయకులు తోట పవన్ కుమార్, డా. అడపా శ్రీనివాస్, కిమిడి శ్రీరామ్, పలువురు పోలీస్ అధికారులు, జనసేన/కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారులి.

## బాపట్ల చీల్ రోడ్డు సెంటర్ నందు విస్తృతంగా వాహన తనిఖీ నిర్వహించిన పట్టణ ఎస్సై విజయ్ కుమార్



బాపట్ల నేటి శుభోదయమే 21 :బాపట్ల జిల్లా ఎస్పీ బీ. ఉమామహేశ్వరరావు గారి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి చంద్రమౌళి గారి సూచనలు మేరకు బాపట్ల టౌన్ సిఐ రాంబాబు గారి ఆధ్వర్యంలో టౌన్ ఎస్సై విజయ్ కుమార్ వాహన తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రమైన బాపట్ల టౌన్ ఛీల్ రోడ్ సెంటర్ నందు టౌన్ ఎస్సై విజయ్ కుమార్ వాహనదారులతో మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వాహనదారులను అభినందించి.అదే సమయంలో హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే వాహనదారులకు హెల్మెట్ ధారణ వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. లక్ష రూపాయలు పెట్టి వాహనం కొని వాటిపై ప్రయాణిస్తున్న వారి ప్రాణం విలువ విలువ కట్టలేనిది. 1000 రూపాయలు పెట్టి నాణ్యమైన హెల్మెట్ కొనుక్కొని ధరించటం వల్ల యాక్సిడెంట్లు అయినా సమయంలో వారి మరణించే 90 శాతం వర్క్ తగ్గుతుంది. హెల్మెట్ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు అని వాహనదారుల్ని పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్ ప్రశ్నించారు.ప్రతిరోజు వాహన తనిఖీ చేపట్టడం యొక్క ముఖ్య ఉద్దేశ్యము రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలను రక్షించటం ముఖ్య ఉద్దేశం.ప్రతి ఒక్కరూ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపిన వారిపై రోడ్డు భద్రత చట్టం ప్రకారం చర్యలు తప్పు అంటున్న పట్టణ ఎస్సై విజయ్ కుమార్.పట్టణ ఎస్సై విజయ్ కుమార్ వాహనదారులతో మాట్లాడుతూ హెల్మెట్ అనేది ప్రాణాల్ని కాపాడే అప్పన్నహస్తమని, దీన్ని ఎప్పుడూ భారంగా భావించవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై విజయ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ విక్టర్ వారి బృందం పాల్గొన్నారు.

## నిప్పుల కుంపటిగా ఏపీ పిడుగురాళ్లలో 48 డిగ్రీలు

**-కృష్ణాజిల్లా నందివాడలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత**



గుడివాడ, మే 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఎండల తీవ్రతతో ఆంధ్రప్రదేశ్ నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.ఏపీలోని వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు.

## సీసీఎస్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్

**గతంలో ప్రాపర్టీ నేరాలకు పాల్పడిన వారిపై నిరంతరం నిఘా ఉంచాలి**



బాపట్ల నేటి శుభోదయమే 21:నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరస్థులను గుర్తించి, దొంగిలించబడిన ఆస్తులను రికవరీ చేయాలిచెట్ల వల్ల ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందిరాబోయే నాలుగు రోజుల పాటు జిల్లాలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది ప్రజలు, విధులలో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ చెట్ల వల్ల ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. గురువారం ఎస్పీ జిల్లా సీసీఎస్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.స్టేషన్ ఆవరణలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలను పరిశీలించిన ఎస్పీ, వాటికి సంబంధించిన చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసి, అసలైన బాధితులకు త్వరితగతిన అప్పగించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నమోదైన దొంగతనం కేసుల రికవరీ పురోగతిపై ఆరా తీసిన ఆయన, రికవరీ శాతాన్ని మరింత పెంచాలని సూచించారు. సమాజంలో నేరాల నియంత్రణ కోసం పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, అందుకోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.అనంతరం ఎస్పీ సీసీఎస్



పోలీస్ స్టేషన్ ఆవరణలోని మొక్కలకు నీటిని అందించడానికి ఏర్పాటు చేసిన మోటార్, నీటి పంపింగ్ సిస్టంను ప్రారంభించి, ఆ పరిసరాలలో కొబ్బరి మొక్కను నాటారు. చెట్లు నాటడం వల్ల పరిసరాలు పచ్చదనంతో నిండి, ఆహ్లాదకరమైన ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందన్నారు. పోలీస్ స్టేషన్ లు, కార్యాలయాల ఆవరణలో ఉన్న కాళీ ప్రదేశాలలో మొక్కలు నాటలని పోలీస్ అధికారులకు తెలిపారు.ప్రస్తుతం జిల్లాతో రానున్న 4 రోజులలో పాటు పలు ప్రాంతాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు, విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, ఇన్‌స్పెక్టర్ పి.ప్రేమయ్య, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీపై ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు వ్యాఖ్యలు అవాస్తవం వెంటనే ఉపసంహరించుకోవాలి:

**-జనసేన గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్**



గుడివాడ, మే 21(అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే డిప్యూటీ సీఎం మా నాయకుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీ లక్ష్యమని గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. జనసేన పార్టీపై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సత్యనారాయణపురం లోని పార్టీ కార్యాలయంలో శ్రీకాంత్ విలేకరులతో మాట్లాడారు.జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమం గురించే ఆలోచిస్తుందని, ఇతర పార్టీలు, వ్యక్తుల గురించి మాట్లాడే అవసరం జనసైనికులకు లేదని శ్రీకాంత్ అన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ రాష్ట్ర, దేశ సంక్షేమం కోసం పుట్టిన పార్టీ అని పేర్కొన్నారు. నాగేశ్వర్ రావు మాటలు వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి స్క్రిప్ట్ ప్రకారమే ఉన్నాయని ఆరోపించారు. మేధావి అని చెప్పుకునే నాగేశ్వర్ రావు జనసేన పార్టీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని బూరగడ్డ శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## వాటర్ ప్లాంట్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**: విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ**

**ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వాటర్ ప్లాంట్లలో అధికారుల తనిఖీలు**



గన్నవరం, మే 21( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గన్నవరం నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటిని అందిస్తున్న పబ్లిక్, ప్రైవేటు వాటర్ ప్లాంట్లలో పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నాణ్యత లేని, కలుషిత తాగునీరు సేవించడం ద్వారా ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉన్నందున తక్షణం గన్నవరం నియోజకవర్గంలోని ప్రైవేటు, పబ్లిక్ వాటర్ ప్లాంట్లలో తనిఖీలు నిర్వహించి సదరు ప్లాంట్ల ద్వారా సరఫరా అవుతున్న నీటిని ల్యాబ్ లలో పరీక్షలు చేయించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన యార్లగడ్డ తక్షణం అన్ని వాటర్ ప్లాంట్లను పరిశీలించి నిర్దిష్టమైన నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాంట్లలో ఎప్పటికప్పుడు ఫిల్టర్లు మార్చేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. నిర్దిష్ట నాణ్యతా ప్రమాణాలు పాటించని, నిబంధనలు ఉల్లంగించిన ప్లాంట్ల యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గన్నవరం నియోజకవర్గంలోని ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందించటమే లక్ష్యంగా అధికారులు క్రమం తప్పకుండా వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయాలని, తనిఖీల నివేదికను ఉన్నతాధికారులతో పాటు తనకు సమర్పించాలని ఆదేశించారు.

## మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహించాలి: ఎమ్మెల్యే గద్దె

విజయవాడ, మే 21 (నేటి శుభోదయ):- తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు మహానాడును పెద్ద పండుగ మాదిరిగా నిర్వహించుకుంటామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. అయితే, ప్రస్తుతం పొదుపు చర్యలు పాటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు స్థానికంగా నిర్వహించే మహానాడును కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్లస్టర్ల వారిగా ఘనంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పులోని ఎమ్మెల్యే కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ క్లస్టర్లతో వర్చువల్ మహానాడు నిర్వహణ గురించి సమావేశం జరిగింది. ఎమ్మెల్యే గద్దె పాల్గొన్నారు.ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ మహానాడు అంటే పండుగ లాంటిందని తెలిపారు. ప్రస్తుతం నెలకొని ఉన్న ప్రత్యేక పరిస్థితుల్లో, యుద్ధం కారణంగా పొదుపు పాటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎక్కడిక్కడే మహానాడు నిర్వహించాలని పార్టీ ఆదేశించిందని వెల్లడించారు. విజయవాడ తూర్పులోని 11 క్లస్టర్లతో 11 చోట్ల మహానాడులను నిర్వహిస్తామన్నారు. మహానాడు ఒక చోట జరిగితే పండుగ వాతావరణంగా భారీగా ఉండేదని, అన్ని జిల్లాల నుంచే కాకుండా తెలంగాణా రాష్ట్రం నుంచి కూడా నాయకులు మహానాడు వస్తారని, దాంతో నాయకులు కార్యకర్తల మధ్య పరిచయాలు పెరిగేవని పేర్కొన్నారు. మహానాడులో చర్చించుకుని చేసే తీర్మానాలు, ప్రజలను చైతన్య పరిచే విధానాలు, గొడ్డలి పార్టీ చేస్తున్న డ్రామాలు, వైఎస్సార్‌సీపీ నాయకులు కల్తీ మద్యం తయారు చేసి ఆ వ్యవహారాన్ని కూటమి ప్రభుత్వంపై నెట్టడానికి చేసిన ప్రయత్నాలు మహానాడులో చర్చించుకుంటామన్నారు. ప్రచండంగా కాస్తున్న ఎండలను కూడా దృష్టిలో పెట్టుకుని మహానాడును ఎక్కడిక్కడ నిర్వహించాలని నిర్ణయించామన్నారు. కేంద్ర కార్యాలయం నుంచి వచ్చే సూచనలను పాటిస్తూ మహానాడును నిర్వహించడానికి అన్ని ఏర్పాటు చేస్తున్నామని గద్దె చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గద్దె క్రాంతికుమార్, చెన్నుపాటి గాంధీ, ముమ్మనేని ప్రసాద్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, గొరిపర్తి నామేశ్వరరావు, గుమ్మడి గురుప్రసాద్, పొట్లూరి సాయిబాబు, దొమకొండ రవి, రత్నం రమేష్, షేక్ ఫిరోజ్, తలపాటి ప్రసాద్, సొంగా సంజయ్‌వర్మ, మాదాల చిన్నతల్లి, గద్దె రమేష్, దేవరపల్లి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## "నాడు సమస్యలు.. నేడు పరిష్కారాలు" కార్యక్రమంతో ప్రజలకు చేరువగా యువ నాయకులు బొండా సిద్దార్థ




విజయవాడ, మే 21 (నేటి శుభోదయ):- "నాడు సమస్యలు -- నేడు పరిష్కారాలు" కార్యక్రమం ద్వారా 58వ డివిజన్ నందమూరి నగర్ లో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్దార్థ గురువారం పర్యటించారు. ఏప్రిల్ 30వ తేదీన ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ 58వ డివిజన్ నందమూరి నగర్, వై.వి.రావు ఎస్టేట్ ప్రాంతంలో 1500 కె.ఎల్ సామర్థ్యంతో నిర్మించిన భారీ ఎల్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు, ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా తమ సమస్యను ఎమ్మెల్యే బొండా ఉమా దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించి ఎంపి కేశినేని చిన్ని సహకారంతో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో చర్చించి అత్యంత వేగంగా ఈ భారీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బొండా సిద్దార్థ మాట్లాడుతూ విజయవాడ నగరంలో నిర్మించబడిన అతిపెద్ద వాటర్ ట్యాంక్‌లలో ఇది ఒకటని తెలిపారు, రూ.13 కోట్ల వ్యయంతో 15వ ఆర్థిక సంఘం నిధులు, అమృత్ పథకం, జనరల్ ఫండ్ ద్వారా నిర్మించారు అని, ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ, స్టార్మ్ వాటర్, బుడమేరు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ అమరావతి తరహాలో విజయవాడ నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.అలాగే ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, వీధి దీపాల వంటి సదుపాయాలు చేరేలా బొండా ఉమా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఇంకా ఇలాంటి సమస్యలు ఎక్కడ ఉన్న వెంటనే పరిష్కరిస్తామని తెలియజేసారు. కాలనీవాసులు మాట్లాడుతూ నందమూరి నగర్ తోట వారి వీధి 17వ లైన్ లో ఈ శివారు ప్రాంతం లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, రోడ్లు లేక, మంచినీటి సదుపాయం లేక, వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, జనసంచారం తక్కువగా ఉండటంతో పాములు, విషపురుగులు తిరుగుతూ ప్రజలు భయాందోళనలకు గురయ్యేవారని,2024లో చీణూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, బొండా ఉమా ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఈ ప్రాంతానికి కొత్త వెలుగులు వచ్చాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ంఆయన ప్రత్యేక చొరవతో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు ఏర్పాటు కావడంతో పాటు ఇప్పుడు భారీ వాటర్ ట్యాంక్ నిర్మాణం ద్వారా తాగునీటి సమస్య కూడా పూర్తిగా పరిష్కారమైందని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే కుమారులు స్వయంగా ఇంటింటికీ వచ్చి సమస్యలను అడిగి తెలుసుకుని, అవి పరిష్కారమయ్యాయా లేదా అని తిరిగి పరిశీలించడం చాలా ఆనందంగా ఉందని స్థానిక మహిళలు తెలిపారు. "నాడు సమస్యలు -- నేడు పరిష్కారాలు" కార్యక్రమం ద్వారా ప్రజలకు నాయకత్వం మరింత చేరువైందని, ఇలాంటి ప్రజా సేవ చేసే నాయకత్వం తమకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు, పార్టీ నాయకులు, మహిళలు, కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## "ఆపరేషన్ క్లీన్ స్వీప్" అమలుపై శాఖాధిపతులతో కమిషనర్ ధ్యానచంద్ర వీడియో కాన్ఫరెన్స్



విజయవాడ, మే 21 (నేటి శుభోదయ):– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం పై విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర శాఖాధిపతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శనివారం నుండి ప్రారంభంకానున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, విభాగాల వారీగా చేపట్టాల్సిన కార్యాచరణపై శాఖాధిపతులకు కమిషనర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం నగరాన్ని సంపూర్ణ పరిశుభ్రతతో తీర్చిదిద్దడమేనని తెలిపారు. కేవలం పారిశుద్ధ్య కార్మికులు, అధికారులు మాత్రమే కాకుండా ప్రజలందరూ భాగస్వామ్యంతో ముందుకు వస్తేనే "స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" లక్ష్యం సాధ్యమవుతుందని, తద్వారా "స్వర్ణ ఆంధ్రప్రదేశ్" నిర్మాణానికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి సూచించినట్లు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలను శాఖాధిపతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగు వారాలపాటు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. మొదటి వారంలో నగరంలోని రెడ్ స్పాట్లు, ఎల్లో స్పాట్లను గుర్తించి పూర్తిస్థాయిలో పరిశుభ్రపరచాలని, రెండో వారంలో స్ట్రాం వాటర్ డ్రైన్లు, ప్రధాన కాలువలు, ఉపకాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మూడో వారంలో నివాస, వాణిజ్య ప్రాంతాల్లో బల్క్ వేస్ట్ జనరేటర్ల శుభ్రత చేపట్టాలని, నాలుగో వారంలో ప్రజా మరుగుదొడ్లు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల పరిశుభ్రత, నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే నగరంలోని ప్రతి విభాగం సమన్వయంతో పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని కమిషనర్ సూచించారు. ప్రజలందరూ భారీగా పాల్గొని "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో విజయవాడను మరింత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## పథకం ద్వారా డౌన్ పేమెంట్ 15,000 వేల రూపాయలు చెల్లించి స్వయంగా షేఖ్. బాజీ షరీఫ్ కు నూతన ఆటోను అందజేసిన బొండా రవితేజ



విజయవాడ, మే 21 (నేటి శుభోదయ):– 63వ డివిజన్ రాజీవ్ నగర్‌కు చెందిన షేఖ్. బాజీ షరీఫ్ గతంలో విజయవాడ నగరంలో సంభవించిన బుడమేరు వరదల కారణంగా తన సొంత ట్రావెల్స్ వ్యాపారంలో తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారు, అనంతరం కొత్తగా వ్యాపారం ప్రారంభించేందుకు ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో కుటుంబ పోషణ కూడా భారంగా మారింది. ఈ నేపథ్యంలో తన సమస్యను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుకు వివరించగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి సహాయం అందించాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా రవితేజ కు సూచించారు. దీనిపై స్పందించిన బొండా రవితేజ స్వయంగా షేఖ్. బాజీ షరీఫ్ ని కలిసి, ఆయనకు ఏ రంగంలో ఆసక్తి ఉందో తెలుసుకొని ఉపాధి కల్పించే దిశగా ముందడుగు వేశారు. ఆటో డ్రైవింగ్ ద్వారా కుటుంబాన్ని పోషించుకోవచ్చని భావించి, వెంటనే ప్రా-4 పథకం ద్వారా 15,000 ఆర్థిక సహాయం అందించి ఆటోకు డౌన్ పేమెంట్ చెల్లించి, ఆటోను స్వయంగా బాజీ కి అందజేశారు. ఈ సందర్భంగా షేఖ్. బాజీ షరీఫ్ మాట్లాడుతూ కష్టకాలంలో తన కుటుంబానికి అండగా నిలిచి జీవనోపాధి కల్పించిన ఎమ్మెల్యే బొండా ఉమాకు యువ నాయకులు బొండా రవితేజ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ సుధాకర్‌ను వేధించిన వైకాపా పాలన దళిత సమాజంపై జరిగిన దారుణానికి నిదర్శనం

– టీడీపీ జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి



పెనమలూరు, మే 21( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) వైకాపా ప్రభుత్వ పాలనలో దళితులు, బీసీలు,మైనార్టీలు మరియు బడుగు బలహీన వర్గాలు తీవ్ర అన్యాయాలకు గురయ్యాయని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి విమర్శించారు. పెనమలూరు నియోజకవర్గ పరిధిలోని తాడిగడప మున్సిపాలిటీ పోరంకి బి. జె. ఆర్. నగరలోని డాక్టర్ సుధాకర్ స్మారకార్థంఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రజల తరఫున ప్రశ్నించిన వారిని అణగదొక్కడం, బెదిరించడం,వేధించడం వైకాపా పాలనలో సాధారణమైందని అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బందికి సరైన రక్షణ పరికరాలు,మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేసిన డాక్టర్ సుధాకర్ ని లక్ష్యంగా చేసుకుని వైకాపా ప్రభుత్వం అమానుషంగా వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నడిరోడ్డుపై అవమానకరంగా వ్యవహరించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని పేర్కొన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే నిరంకుశ పాలనకు ముగింపు పలుకుతూ,ప్రస్తుతం ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు,డాక్టర్ సుధాకర్ సేవలను స్మరించుకుంటూ వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆదేశానుసారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అనుమోలు ప్రభాకర్, కూటమి నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పీత గోపీచంద్, యార్లగడ్డ సుచిత్ర, కోయ ఆనందప్రసాద్, వేమూరి ప్రసాదు, భూక్య సౌజన్య, బొంగరాల అబ్రహం, ముక్కామల విగ్నేశ్వర చౌదరి పాల్గొన్నారు

## సమాజ సేవలో రామసేన అధ్యక్షులు 'కంబాల శ్రీనివాసరావు దంపతుల' అరుదైన మైలురాయి..!!

### – అన్నవరం సత్యదేవుని సాక్షిగా అమెరికా ప్రయాణం..!

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);సహజంగా ఎవరైనా విదేశాలకు వెళ్తున్నారంటే కేవలం కుటుంబ సభ్యులు, ఆత్మీయులు మాత్రమే విమానాశ్రయానికి వచ్చి వీడ్కోలు పలకడం చూస్తుంటాం. కానీ, ప్రజా హృదయాల్లో నిలిచిన ఒక నిఖార్సైన నాయకుడు, సేవాతత్పరుడు విదేశాలకు వెళ్తుంటే.. వందలాది మంది తరలివచ్చి పండగ వాతావరణాన్ని తలపించడం ఒక్క కంబాల శ్రీనివాసరావుకే చెల్లింది. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు, విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు మరియు గోకవరం గ్రామ వాసి అయిన కంబాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి పద్మావతి దేవి గంగారత్నం దంపతులు అమెరికా ప్రయాణమయ్యారు. విశేషమేమిటంటే, వీరి అమెరికా ప్రయాణం రోజే వారి వివాహ వార్షికోత్సవం కావడం విశేషం. ?సత్యదేవుని సన్నిధిలో 'సత్యనారాయణ వ్రతం' నిర్వహించుకున్నారు. ?తమ వివాహ వార్షికోత్సవ శుభదినాన్ని పురస్కరించుకుని కంబాల దంపతులు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరంలో శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం వారు విశాఖపట్నం ఎయిర్పోర్ట్ నుండి అమెరికాకు పయనమయ్యారు.





### సేవా గుణానికి దక్కిన నీరాజనం -

కంబాల శ్రీనివాసరావు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, ఆధ్యాత్మిక సేవా రంగాల్లో తనదైన ముద్ర వేశారు. దేవాలయాల అభివృద్ధికి, జీర్ణోద్ధరణకు లక్షలాది రూపాయలు వెచ్చించడమే కాకుండా, ఆలయాల వద్ద నిర్వహించే అన్న సమారాధనలకు భారీ విరాళాలు అందిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. ?ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతగా.. పోలవరం, జగ్గంపేట, కాకినాడ, రాజమండ్రి రూరల్, రాజానగరం ప్రాంతాలకు చెందిన బీజేపీ నాయకులు, రామసేన ప్రతినిధులు, అభిమానులు భారీ సంఖ్యలో విశాఖ ఎయిర్పోర్ట్‌కు తరలివచ్చారు. కంబాల దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలపడంతో పాటు, వారి అమెరికా ప్రయాణానికి ఘనంగా వీడ్కోలు పలికారు.

### అభిమానుల పట్ల ఉదారత -

తమపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు గానూ శ్రీనివాసరావు తన ఉదారతను చాటుకున్నారు. తనకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన అభిమానులు, కార్యకర్తలందరికీ అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధిలో సామూహిక వ్రతాలను ఆయన సొంత ఖర్చులతో నిర్వహించారు. అంతేకాకుండా, గోకవరం నుండి అన్నవరం, విశాఖపట్నం వెళ్లి వచ్చేందుకు అవసరమైన వాహన సదుపాయం, వసతి, మరియు భోజన వసతులను కూడా కంబాల దంపతులే స్వయంగా సమకూర్చడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. రాజకీయాల్లో, ఆధ్యాత్మిక సేవా పథంలో ఎందరికో మార్గదర్శిగా నిలుస్తున్న కంబాల శ్రీనివాసరావు అమెరికా ప్రయాణం విజయవంతం కావాలని, ఆ దంపతులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నియోజకవర్గ ప్రజలు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## అన్న క్యాంటీన్ల వద్ద ప్రజలకు ఎండ తాకిడి లేకుండా ప్రత్యేక నీడ ఏర్పాట్లు



విజయవాడ, మే 21 (నేటి శుభోదయ):– ప్రస్తుతం నగరంలో కొనసాగుతున్న తీవ్రమైన ఎండల దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టిందని, నగర పరిధిలో ఉన్న అన్ని అన్న క్యాంటీన్ల ముందు ప్రజలు ఎండలో ఇబ్బందులు పడకుండా తాత్కాలిక నీడ ఏర్పాట్లు చేసినట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, బుధవారం రాత్రి నుండి మొదలుపెట్టి గురువారం ఉదయం కల్లా నగరంలోని 11 అన్న క్యాంటీన్ల వద్ద వీఎంసీ సిబ్బంది ప్రత్యేకంగా తాత్కాలికంగా నీడ కల్పించే ఏర్పాట్లు పూర్తి చేశారని, ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో అన్న క్యాంటీన్లకు అధిక సంఖ్యలో ప్రజలు వస్తారు కాబట్టి, క్యూలైన్లలో వేచి ఉండే సమయంలో ఎండ తీవ్రత వల్ల అసౌకర్యం కలగకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యం మా ప్రాధాన్యతని, ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అన్న క్యాంటీన్ల వద్దకు వచ్చే ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నీడ ఏర్పాట్లు చేశారని, అలాగే త్రాగునీటి సరఫరాను కూడా పెంచి, క్యాంటీన్లకు వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా నగరంలో హీట్‌వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, మధ్యాహ్న సమయంలో అవసరం లేకపోతే బయటకు రాకుండా ఉండాలని, తగినంత నీరు తీసుకోవాలని సూచించారు.

## యువతలో సాహిత్య అభిరుచి పెంపొందించాలి

–ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

రాజమండ్రిలో జూన్ 6, 7 తేదీల్లో ఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు

–గుడివాడలో మహాసభల ప్రచార పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ, మే21 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) ప్రవాసాంధ్రులకు మాతృభాషపై మమకారం పెంచేలా, యువతలో సాహిత్య అభిరుచిని పెంపొందించేలా కార్యక్రమాలు జరగాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. రాజమండ్రిలో జూన్ 6, 7 తేదీల్లో శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించే ఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల ప్రచార పత్రికలను గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం సాయంత్రం ఆవిష్కరించారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అనేక దేశాలకు చెందిన తెలుగు సాహితీవేత్తలు, కవులు, కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి ప్రపంచ మహాసభలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా సభలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని కలిపే ఈ మహాసభలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. మహాసభల నిర్వాహకులు మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ఈ సాహిత్య వేడుకలో కవులు, కళాకారులకు పురస్కారాలు ప్రదానం చేస్తామన్నారు. తెలుగు భాష ప్రాముఖ్యతను చాటే చిత్ర ప్రదర్శనలు, కళారూపాలు, సాంప్రదాయ నృత్యాలు, జానపద కళా ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు రచయితల పరిశోధన పత్రాల సమర్పణ, కవి సమ్మేళనాలు, పుస్తక ఆవిష్కరణలు కూడా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మహాసభల జాతీయ కార్యదర్శి పుల్లేటికుర్తి ఎస్వి శ్రీనుబాబు, విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘ కృష్ణాజిల్లా అధ్యక్షులు చింతలూరి సత్యనారాయణ,ప్రొఫెసర్ డాక్టర్ గోవింద్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ లింగం చిట్టిబాబు, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 2 వ, తేదీ వరకు భారీ ఎత్తున కోరుకొండ గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు..!!

– జూన్ 1 వ, తేదీ సోమవారం భారీ ఊరేగింపు..!!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రం కోరుకొండ గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఈనెల 31 తేదీ నుండి జూన్ రెండో తేదీ వరకు అతి వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు తెలిపారు. అమ్మవారి గరగలు లాంఛనంగా బయటకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు వారం రోజులు పాటు గ్రామంలో గరగల రూపంలో గ్రామంలో నిర్వహిస్తారు. అనంతరం జూన్ ఒకటో తేదీ సోమవారం శ్రీ అంకాలమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంపై అలంకరించి గ్రామోత్సవం.. భారీ ఎత్తున ఊరేగింపు జరుగుతుందని ఆలయ కమిటీ తెలియజేశారు. అలాగే రెండో తేదీ మంగళవారం గ్రామంలో అమ్మవారికి నైవేద్యాలు సమర్పిస్తారన్నారు. ఈ కార్యక్రమాలకు గ్రామానికి చెందిన ఆడపడుచులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని ఉత్సవ నిర్వహకులు, యూత్ సభ్యులు తెలియజేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## వెంకటేశ్వరస్వామి బంగారు కిరీటం మాయం పై దాతల ఫిర్యాదు



గుడివాడ, మే 21 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) గుడివాడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రాంగణంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన బంగారు కిరీటం వ్యవహారంపై దాత మాటూరి సుబ్బా రావు గురువారం టూటౌన్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. సంబంధిత పత్రాలు, ఆర్థిక లావాదేవీలు మరియు ఇతర ఆధారాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో లభ్యమయ్యే ఆధారాల మేరకు తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## "తాడేపల్లిగూడెం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదిత స్థలాల పరిశీలన ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ ప్రారంభం"

### వెంకటరామన్నగూడెం, జగ్గన్నపేట గ్రామాల్లో అధికారుల పర్యటన



తాడేపల్లిగూడెం: మే 21 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::; తాడేపల్లిగూడెం మండల పరిధిలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి సాధ్యసాధ్యాలపై ప్రారంభ స్థాయి పరిశీలన (ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ) చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఆూ×)కు చెందిన చెన్నై ప్రాంతీయ కార్యాలయం నుంచి వచ్చిన ఆరుగురు సభ్యుల మల్టీ-డిసిప్లినరీ బృందం గురువారం తాడేపల్లిగూడెం మండలంలోని వెంకటరామన్నగూడెం, జగ్గన్నపేట గ్రామాల్లో పర్యటించింది. ఈ పర్యటనలో స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం ఇంచార్జి ఆర్డీఓ ప్రవీణ్ వీణ్ కుమార్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, మండల తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత విమానాశ్రయ స్థలాలను ఎయిర్‌పోర్ట్ అథారిటీ బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. భౌగోళిక పరిస్థితులు, భూసేకరణకు అనుకూలత, రవాణా అనుసంధానం, వాతావరణ పరిస్థితులు, భవిష్యత్ విస్తరణ అవకాశాలు, సమీప ప్రాంతాల్లో ఎత్తైన నిర్మాణాలు, హైటెన్షన్ విద్యుత్ లైన్లు వంటి సాంకేతిక అంశాలపై సమగ్రంగా అధ్యయనం నిర్వహించారు. ప్రతిపాదిత ప్రాంతంలో విమానాశ్రయ నిర్మాణానికి అనువైన పరిస్థితులు ఉన్నాయా అనే దానిపై ప్రాథమిక సమాచారాన్ని అధికారులు సేకరించారు. అలాగే భూభాగ స్వరూపం, పరిసర గ్రామాల పరిస్థితులు, కనెక్టివిటీ, రహదారి సదుపాయాలపై కూడా పరిశీలనలు చేపట్టారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో ప్రాంతీయ కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుందని తెలిపారు. విమానాశ్రయం ద్వారా పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ మరియు పర్యాటక రంగాల అభివృద్ధికి ఊతం లభిస్తుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయిగా నిలుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశీలన అనంతరం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం సేకరించిన వివరాల ఆధారంగా సమగ్ర నివేదికను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు, విఆర్వోలు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "ఆయుష్ నేత్రాలయ ఆప్టికల్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బోండా ఉమా

--ప్రజలకు నాణ్యమైన నేత్ర సేవలు అందించాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆకాంక్ష



విజయవాడ, మే 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు అధిక శాతం మంది దృష్టి సమస్యలు, రీడింగ్ సమస్యలు, హెడేక్, షార్ట్ సైట్, లాంగ్ సైట్ వంటి నేత్ర సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్నారని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని కస్తూరిబాయ్ పేట పుష్ప హోటల్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్ నేత్రలయ ఆప్టికల్స్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఆధునిక వైద్య సాంకేతికతతో ప్రస్తుతం మెరుగైన చికిత్సలు, లెన్సులు, రీడింగ్ గ్లాసులు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలుగా నేత్ర సేవల రంగంలో అనుభవం కలిగిన కృష్ణారెడ్డి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ ఆప్టికల్స్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. సాధారణ గ్లాసులు నుండి కూలింగ్ గ్లాసులు, ఆధునిక లెన్సులు వరకు అన్ని



రకాల సేవలు ఒకే చోట అందించడం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా "ఆయుష్ నేత్రాలయ ఆప్టికల్స్" మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ కృష్ణారెడ్డి కి, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మెన్ కొనకళ్ళ నారాయణరావు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ మరియు అభివృద్ధి మండల ఛైర్మన్,కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి , మాజీ కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ సింగం వెంకన్న, బీసీ సెల్ నాయకులు బెజవాడ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా గౌడ్ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక"




తాడేపల్లిగూడెం మే21 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ) :::;తాడేపల్లిగూడెం నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు కోట రాంబాబు అధ్యక్షతన స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్ నందు బుధవారం సాయంత్రం రాష్ట్ర గౌడ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయా జిల్లాల్లో ఉన్న సంఘాలు అన్నింటిని బలోపేతం చేసే కార్యక్రమం లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులుగా మట్టా వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మిద్దే కనకారావు, జిల్లా ఉపాధ్యక్షులుగా మట్టా రామకృష్ణ మరియు పడమటి వెంకటకృష్ణ, కోశాధికారిగా కట్టా పోతురాజు,.మరియు జిల్లా కార్యదర్శులుగా మిద్దె ఆదినారాయణ, అయినం కృష్ణ జిల్లా కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గంలో కార్యదర్శులుగా చిటకని శ్రీనివాస్, కారంకి వీర్రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు తాతా శ్రీనివాసరావు, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు వాకా రామ్ గోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల వెంకటాచలం, కోశాధికారి వీరంకి రంగారావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి రాజులపాటి కళ్యాణి ,శివ ప్రసాద్,అశోక్ గౌడ్,మట్టా వీరబాబు,అయినం బాలకృష్ణ నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు అత్తిలి శ్రీనివాస్, వాకా నాని, అత్తిలి బాబి, చిటకని సూర్యప్రకాష్ , కట్టా సాయి, వీరమల్ల సుబ్రహ్మణ్యం, కట్టా పండు మరియు ఇతర గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో రంగులు మార్చే ఊసరివెల్లిలిదే పెత్తనం

- సందిగ్ధంలో తాజా మాజీ కార్పొరేటర్ల భవితవ్యం
- బాబునే రాంగ్ డైరెక్షన్లో నడిపిస్తున్న ఆ ఇద్దరే
- ప్రతి డివిజన్లలో మాజీ కార్పొరేటర్లు,


### రెండో క్యాడర్ కు పొసగని సఖ్యత




ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారధ్యంలో ఈ రెండు సంవత్సరాల పాటు పరిపాలన సజావుగా కొనసాగింది. అయితే ఆ తర్వాతనే తలనొప్పులు తాత్కాలికం అయినా రోజు రోజుకు ఖమ్మం నగరంలో గల అన్ని డివిజన్లలో అధికార పార్టీ కాంగ్రెస్ లో వర్గ విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలో ఏ డివిజన్ పరిధిలో చూసిన రంగులు మార్చే ఊసరివెల్లిలిదే పెత్తనం చెలామణి అవుతోందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ ఉసిరివెల్లిలు ఏది చెప్పితే అదే అమలు అవుతోందని సమాచారం. వీరికి ఇంతా పవర్ ఎవరూ ఇచ్చారో అర్థం కాని విషయం గా మారుతోంది. ఊసరవెల్లి లా వ్యవహరిస్తున్న ఆ వ్యక్తుల వల్ల మొత్తానికే నష్టం వాటిల్లింది అనే అనుమానం కలగమానదు. అయితే ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్లలో తాజా మాజీ కార్పొరేటర్లు సందిగ్ధంలో పడి తమ భవితవ్యం ఏమిటో అర్థం కావడం లేదు అని మాజీ కార్పొరేటర్లు ఆందోళన చెందుతున్నారు. ఇలా అయితే ఎలా అని చర్చించుకోవడం ఇప్పుడు ఖమ్మం నగరంలో పెద్ద హాట్ టాపిక్ గా మారుతోంది. ఇంతా కాలం డివిజన్ కోసం కష్టపడితే, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అయా డివిజన్లలో అధికార పార్టీ కి చెందిన రెండో క్యాడర్ పెత్తనం చెలామణి అవుతున్న సందర్భంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదంతా ఇలానే కొనసాగితే భవిష్యత్తులో అధికార పార్టీ కాంగ్రెస్ కు పెద్ద దెబ్బ తగిలే ప్రమాదం లేకపోలేదు. మరోవైపు ఒక ప్రక్క మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గౌరవంగా రాజకీయాలు చేస్తున్నారు అనే భావన అందరిలో ఉన్నా, మంత్రి తుమ్మల తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ మాత్రం రెండో క్యాడర్ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. అయితే బాబు యుగంధర్ ను రాంగ్ డైరెక్షన్లో ఓ ఇద్దరే నడిపిస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. అనేక డివిజన్లలో తాజా మాజీ కార్పొరేటర్లు, రెండో క్యాడర్ గా చెలామణి అవుతున్న అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుల మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటోంది అనే పరిస్థితి నెలకొంది. ఏదైనా అధికార పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంలో తాజా మాజీ కార్పొరేటర్లు, రెండో క్యాడర్ కు పొసగని సఖ్యత మధ్య ఘర్షణలకు దారి తీస్తుంది. ఇటివల కాలంలో అధికార పార్టీ నేతలు, కార్పొరేటర్ల పైనే పలు పోలీసు స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. ఇలా అయితే పార్టీ మనుగడ దెబ్బ తినే పరిస్థితి లేకపోలేదు. పరువు ప్రతిష్టతను కోల్పోయే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే పలు డివిజన్లలో ఉన్న పలు సమస్యలపై స్వయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఖమ్మం నగరంలో మంత్రి తుమ్మల జోక్యం చేసుకొక పోతే పార్టీ భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికైనా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రంగంలోకి దిగి సఖ్యత చేయకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది అని చెప్పక తప్పదు. తక్షణమే ఖమ్మం నగరంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో ప్రక్షాళనకు పూనుకోక పోతే నష్టాన్ని చవి చూడక తప్పదు అని మేధావి వర్గం చెప్పడం కొసమెరుపు.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

- భక్తుల సౌకర్యార్థం టీటీడీ విస్తృత ఏర్పాట్లు
- శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా తాగునీరు, అన్న ప్రసాదాల పంపిణీ.
- రేడియా అండ్ బ్రాడ్ కాస్టింగ్ ద్వారా 5 భాషల్లో భక్తులకు దర్శన సమాచారం.- వేసవి వేడికి ఇబ్బంది కలగకుండా చలువ పందిళ్లు ఏర్పాటు



తిరుపతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: వేసవి రద్దీ నేపథ్యంలో శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో గురువారం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొనడంతో భక్తుల సౌకర్యార్థం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. భక్తులకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కల్పించేందుకు బాటగంగమ్మ సర్కిల్ నుండి గోగర్భం డ్యామ్ సర్కిల్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్ వరకు చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, మ్యూజియం ప్రాంగణం, నారాయణగిరి ఉద్యానవనాల్లో నీడనిచ్చే షెల్టర్లు ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో వేచి ఉండే భక్తుల కోసం కూల్ పెయింటింగ్ పనులు, అదనపు తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా శ్రీవారి ఆలయం పరిసరాలు, లడ్డూ కౌంటర్లు, భక్తుల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పందిళ్ల నిర్మాణం చేపట్టారు. ఇదే సమయంలో నాలుగు మాడ వీధుల్లో సింథటిక్ ఎనామెల్ కూల్ పెయింట్ వేయడం ద్వారా భక్తులు నేల వేడి నుండి ఉపశమనం పొందేలా చర్యలు తీసుకున్నారు. బాట గంగమ్మ గుడి సర్కిల్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఏర్పాటు చేసిన క్యూలైన్లలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. టీటీడీ అన్న ప్రసాద విభాగం ఆధ్వర్యంలో శ్రీవారి సేవకుల ద్వారా క్యూలైన్లలోని భక్తులకు నిరంతరాయంగా తాగునీరు, అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. ఉదయం అల్పాహారంగా పాలు ఉప్మా, పొంగల్, మధ్యాహ్నం సాంబారన్నం, పులిహోర, టమోట రైస్, రాత్రి పాలు ఉప్మా, సాంబారన్నం భక్తులకు నిరంతరాయంగా పంపిణీ చేయడం జరుగుతోంది. అదేవిధంగా టీటీడీ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు మొబైల్ వాటర్ డ్రమ్ములతో ఎప్పటికప్పుడు తాగునీరు పంపిణీ చేయడం జరుగుతోంది. రద్దీకి అనుగుణంగా ఔటర్ రింగ్ రోడ్డులో క్యూలైన్ల వెంబడి ఒక మొబైల్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అందుబాటులో ఉంచడం జరిగింది. తిరుమలలో పరిమిత సంఖ్యలో వసతి గదులు నిర్మిచబడ్డాయి. దీంతో 60వేల మంది భక్తులకు మించి తిరుమలలో వసతి కేటాయించడానికి వీలుపడదు. ప్రస్తుతం తిరుమలలో దాదాపు 7500 గదులు, ఐదు యాత్రికుల వసతి సముదాయాలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. గదులు పొందలేని భక్తులు తిరుమలలోని పీఏసీ-1, పీఏసీ-2, పీఏసీ-3, పీఏసీ (పద్మనాభ నిలయం), పీఏసీ-5 లలో ఉన్న దాదాపు తొమ్మిదివేల లాకర్లు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ కూడా భక్తులతో కిక్కిరిసి ఉన్నాయి. తిరుమలలో భక్తులు స్వామివారికి తలనీలాల సమర్పణ కోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో ప్రధాన కల్యాణకట్టతో 11 మినీ కల్యాణ కట్టలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. నిరంతరాయంగా క్షురకులు భక్తులకు సేవలు అందిస్తున్నారు. గత ఐదు రోజుల్లోనే 4,32,213 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. ఇందులో అత్యధికంగా మే 16, 17వ తారీఖుల్లో 90 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. అదేవిధంగా గత ఐదురోజుల్లో తలనీలాలు సమర్పించే భక్తుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. అత్యధికంగా మే 18, 19, 20వ తారీఖుల్లో 43 వేలకు పైగా భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించడం విశేషం. అదేవిధంగా గత ఐదురోజుల్లో తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో దాదాపు 19 లక్షలకు పైగా భక్తులకు అన్న ప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, మజ్జిగ అందించడం జరిగింది. వేసవి తీవ్రత దృష్ట్యా భక్తులకు నీడ, చల్లని వాతావరణం, తాగునీరు, అన్న ప్రసాదాలు, పరిశుభ్రత, వసతి, తలనీలాల సమర్పణ, లడ్డూలు వంటి అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు అందించడం కోసం టీటీడీ యంత్రాంగం విశేష కృషి చేస్తోంది.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

- బూత్ స్థాయి నుంచే పార్టీ నిర్మాణం- గడపగడపకూ కేంద్ర ప్రభుత్వ పథకాలు
- కోయంబత్తూరు వేదికగా బీజేపీ కీలక సమీక్ష
- నేతలకు బీఎల్ సంతోష్, పొంగులేటి సుధాకర్ రెడ్డి దిశానిర్దేశం



కోయంబత్తూరు, నేటి శుభోదయ ::: "తమిళనాడులో ప్రజల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసినప్పుడే ప్రజల గుండెల్లో పార్టీకి సుస్థిర స్థానం దక్కుతుందని జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) ఆదరణీయ బీఎల్ సంతోష్, బీజేపీ జాతీయ నాయకులు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల కో ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సామాన్యుడి గడపకు చేర్చుతూ, ప్రతి పోలింగ్ బూత్ కేంద్రంగా పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి అంటూ భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేసింది. గురువారం కోయంబత్తూరులోని బీజేపీ జిల్లా కార్యాలయం వేదికగా జరిగిన అత్యున్నత స్థాయి కీలక సమీక్షా సమావేశంలో వారు భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో బీఎల్ సంతోష్ మాట్లాడుతూ నాయకులు కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా నేరుగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపుతూ, సామాన్యులకు అండగా నిలవడమే పార్టీ తక్షణ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో మమేకం అయినప్పుడే తమిళనాట భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజల్లో అమితమైన విశ్వాసం కలుగుతుందని, ఆ దిశగా ప్రతి ఒక్క నాయకుడు చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేయాలని ఆయన ఉద్బోధించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి లోతుగా విశ్లేషించారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని పటిష్టం చేసేందుకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ఆయన కీలక సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో పార్టీ కమిటీలను మరింత చురుకుగా మార్చాలని, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సంస్థాగతంగా పునాదులు బలంగా ఉన్నప్పుడే రాజకీయంగా మంచి ఫలితాలు సాధించగలమని, బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని పొంగులేటి స్పష్టం చేశారు. ఒక నది ప్రవాహంలా సాగిన ఈ సమీక్షా సమావేశంలో తమిళనాడు రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇంచార్జి అరవింద్ మీనన్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్, ఉదకమండలం (ఊటీ) నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే భోజరాజన్ సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేసి, యువత, మహిళలను పెద్ద ఎత్తున పార్టీలోకి ఆకర్షించేలా సరికొత్త ప్రణాళికలతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని నేతలు ఈ సమావేశం ద్వారా ఏకగ్రీవంగా నిర్ణయించారు.

## వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని కలిసిన 'అడబాల జగదీష్'..!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె);రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో వైసీపీ అధినేత వైయస్ జగన్మో హన్ రెడ్డిని నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షులు అడబాల జగదీష్ గురువారం కలిశారు . తనకు సోదర సమానుడు అని నియోజకవర్గ కార్యక్రమాల్లో చేదోడుగా ఉంటున్నాడని జక్కంపూడి రాజా జగన్ కి పరిచయం చేశారు. కమిటీల ఏర్పాటు, డిజిటిలైజెషన్ పై జగన్ ఆరా తీశారు . కమిటీల డిజిటిలైజెషన్ ప్రక్రియలో జగదీష్ లో చక్కటి సహ కారం అందిస్తున్నట్లు జగన్ కి తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చేందుకు రానున్న రోజుల్లో ఐటీ విభాగం మరింత చురుకుగా పనిచేయాలని జగన్ సూచించినట్లు జగదీష్ తెలిపారు. ఐటీ విభాగాన్ని నియోజకవర్గంలో మరింత పటిష్ట పరచాలని జగన్మోహన్ రెడ్డి సూచించి నట్లు జగదీష్ తెలిపారు



## దేశంలో రాజ్యాంగంపై నిరంతరం దాడి : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : దేశంలో రాజ్యాంగంపై నిరంతరం దాడి జరుగుతోందని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. రాహుల్ గాంధీ బుధవారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో పర్యటించారు. అక్కడ నిర్వహించిన –బహుజన స్వాభిమాన్ సభ'లో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో రాజ్యాంగంపై నిరంతరం దాడి జరుగుతోందని, అది కేవలం ఒక సాధారణ పత్రం కాదని, డా.బి.ఆర్. అంబేద్కర్, మహాత్మాగాంధీ, వీరపాసి వంటి మహనీయుల సిద్ధాంతాలకు, అలాగే కేరళలో నారాయణ గురు, కర్ణాటకలో బసవన్న వంటి సంస్కర్తల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. బుద్ధుడు, గురునానక్, కబీర్ వంటి వారి గొంతుకలు కూడా రాజ్యాంగంలో ప్రతిబింబించాయని, అలాంటి పత్రాన్ని తప్పక పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలు కేవలం మహనీయుల విగ్రహాలకు నివాళులు అర్పించడమే కాకుండా, రాజ్యాంగంపై మరియు అది సూచించిన భావజాలంపై దాడులు జరిగినప్పుడు వాటిని రక్షించుకునేందుకు ఎదురుతిరగాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశం ప్రతి ఒక్కరిదీ అని, ఏ కులానికో, ఒక వ్యక్తికో, బిలియనీర్‌కో లేదా సంస్థకో చెందినది కాదని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల చేసిన పొదుపు సూచనలను ప్రస్తావిస్తూ, రాబోయే నెలల్లో ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరుగుతుందని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆహార ధాన్యాలు అన్నింటి ధరలు పెరుగుతాయని రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాలకు వెళ్లవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రధాని, ఆ వెంటనే తానే స్వయంగా ఐదు దేశాల పర్యటనకు వెళ్లారని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం, కులగణన నిర్వహించకపోవడం, కొందరు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరించడం ద్వారా ప్రధాని మోడీ రోజుకు 24 గంటలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని మండిపడ్డారు. దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి అంబానీ, అదానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తల లాభాలకే ప్రభుత్వం ప్రాముఖ్యతనిస్తోందని ఆరోపించారు. అంతకుముందు రాయ్‌బరేలీ పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ విప్లవకారుడు వీరపాసికి ఘనంగా నివాళులర్పించారు. మహనీయులను స్మరించుకుంటున్నాం కానీ, వారి సిద్ధాంతాలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడంలో వెనుకబడుతున్నామని, ఈ ధోరణి మారాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రధాని మోడి ని ప్రశ్నించిన జర్నలిస్టుకు చేదు అనుభవం ..!



మెటా : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నార్వే పర్యటన వేళ .... నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో అనూహ్య ప్రశ్న సంధించి వార్తల్లో నిలిచిన నార్వే మహిళా జర్నలిస్టు హెల్లే లింగ్ చేదు అనుభవం ఎదురైంది. ఆమె సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేస్తూ మెటా షాక్ ఇచ్చింది. ఈ విషయాన్ని ఆమె కూడా ధ్రువీకరించారు. హెలె లింగ్ ట్వీట్ చేస్తూ .... తన ఖాతా నిలిపివేయబడటానికి ముందు రోజంతా తన ఇన్‌స్టాను యాక్సెస్ చేయలేకపోయానని తెలిపారు. "పత్రికా స్వేచ్ఛ కోసం చెల్లించాల్సిన చిన్న మూల్యమే ఇది, కానీ ఇలాంటి అనుభవం ఇంతకు ముందెప్పుడూ ఎదురు కాలేదు," అని ఆమె తన సస్పెన్షన్ నోటీసు స్క్రీన్ షాట్ షేర్ చేశారు. మెటా యాజమాన్యంలోని ప్లాట్‌ఫామ్స్ ద్వారా తనను సంప్రదించడానికి ప్రయత్నిస్తున్న వినియోగదారులకు, తన ఇన్‌స్టా, ఫేస్‌బుక్ ఖాతాలు రెండూ సస్పెండ్ అయ్యాయని మరో పోస్ట్‌లో లింగ్ తెలియజేశారు. తాను వీలైనంత ఎక్కువ మంది భారతీయులకు స్పందించాలనుకున్నా, కానీ ఇప్పుడు అది లేట్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కానీ తన ఖాతాలు తిరిగి యాక్టివ్ అవుతాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తన పోస్ట్‌కు ఆమె మెటాను కూడా ట్యాగ్ చేస్తూ రాశారు. కాగా, ప్రధాని మోడి పత్రికా సమావేశంలో తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదంటూ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ బాగా వైరల్ అయింది. ఆమె ఫాలోవర్లు కూడా పెరిగారు. దీనిపై బిజెపి శ్రేణులు లింగ్‌పై విరుచుకుపడగా, పలువురు నెటిజన్లు విభిన్నంగా స్పందించారు.

## జనగణనలో కులగణనను చేర్చకూడదన్న పిటిషన్ కొట్టివేత




న్యూఢిల్లీ : జనగణనలో భాగంగా కులగణనను చేర్చకూడదన్న పిటిషన్ ను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా రాష్ట్రంలో ఎంతమంది వెనుకబడిన వర్గాల వారు ఉన్నారు, ఎతమందికి సంక్షేమం అవసరమో తెలుసుకోవాలని, ఇది విధానపరమైన అంశమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం పేర్కొంది. 2027 జనగణనలో కుల గణన తప్పనిసరిగా భాగంగా ఉండాలా వద్దా అని నిర్ణయించడం కోర్టు పరిధిలోకి రాదని తెలిపింది. జనగణనలో కులగణన తప్పు కాదని వ్యాఖ్యానించింది. పిటిషనర్ సుధాకర్ గుమ్ముల స్వయంగా దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు పైవిధంగా స్పందించింది. ఈ సమాచారాన్ని రాజకీయ నేతలు, కార్పొరేట్ సంస్థలు దుర్వినియోగం చేసేందుకు అవకాశం ఉందని, కుల గణన సమాచారం సేకరింపు సమర్థనీయం కాదని పిటిషన్ పేర్కొంది. 2011 వరకు జనగణనలో కేవలం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారిని మాత్రమే లెక్కించేవారు. 2027 జనగణన రెండవ దశలో కుల గణనను చేర్చనున్నట్లు ప్రభుత్వం పార్లమెంటుకు తెలిపింది. మొదటి దశలో, ప్రతి ఇంటికి సంబంధించిన గృహ పరిస్థితులు, ఆస్తులు, సదుపాయాలకు సంబంధించిన హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ (హెచ్ ఎల్ ఒ) సమాచారాన్ని సేకరించారు. రెండవ దశ జనగణనలో జనాభా సంబంధిత, సామాజిక–ఆర్థిక, సాంస్కృతిక, ఇతర వివరాలను సేకరించనున్నారు. దేశంలో చివరి సారిగా సమగ్ర దేశవ్యాప్త కుల గణనను 1931లో వలస పాలనలో నిర్వహించారు.ు

## మహిళ జలసమాధి ఘటనలో మరో విషాదం

యశవంతపుర: కర్ణాటకలో కొడగు జిల్లాలోని దుబారె ఏనుగుల సంరక్షణాకేంద్రంలో సోమవారం వృద్ధ ఏనుగును మరో ఏనుగు కావేరి నదీతీరంలో తోసేయడం, దాని కింద నలిగిపోయి తమిళనాడు పర్యాటకురాలు మృతిచెందిన ఘటనలో మరో విషాదం చోటుచేసుకుంది. కిందపడిన ఏనుగు మార్తాండ తీవ్రమైన గాయాలతో మంగళవారం తెల్లవారుజామున చనిపోయింది. కంచన్ అనే ఏనుగు దాడి చేయడంతో మార్తాండ కడుపులోకి దంతాలు దిగబడిపోయాయి. చెవుల వెనుక, కాళ్ల మీద సైతం తీవ్రమైన గాయాలయ్యాయి. వెనువెంటనే సమీప ఏనుగుల సాయంతో మార్తాడను బుదర నుంచి పైకి లేపిదీశారు. తర్వాత పశువైద్యులు చికిత్స మొదలెట్టినా ఫలితంలేకుండా పోయిందని అటవీశాఖ పశు వైద్యాధికారి డాక్టర్ ముజీబ్ బృందం మంగళవారం ప్రకటించింది. సౌమ్య స్వభావిగా పేరుగాంచిన మార్తాండ మైసూరు దసరా జ్ఞాపకాలను గుర్తుచేసుకుని అటవీ సిబ్బంది, మావటీలు, జంతు ప్రేమికులు తీవ్ర విచారం వ్యక్తంచేశారు. 53 ఏళ్ల మార్తాండ బరువు 4,500 కేజీలు. మూడేళ్ల క్రితం హసన్ జిల్లాలోని ఆలూర్‌లో దీనిని అధికారులు బంధించి సంరక్షణాకేంద్రానికి తీసుకొచ్చి దీని ఆలనాపాలన చూస్తున్నారు. దీనిపై దాడిచేసిన 26 ఏళ్ల కంజన్ గజరాజును 2014లో అదేజిల్లాలోని ఏసలూర్‌లో బంధించి ఇక్కడికి పట్టుకొచ్చారు. మార్తాండపై దాడిచేసిన చంపడంతో ఇకపై దానిని మైసూర్ దసరా ఉత్సవాలకు పంపబోమని అధికారులు స్పష్టంచేశారు.

# తీరికూర్చుని త్రిభాషా సూత్రం




దేశంలో హిందీ భాషకు ఆధిపత్య స్థానం కల్పించాలనుకుంటున్న ప్రతిసారీ దక్షిణాదిలో... ముఖ్యంగా తమిళనాడులో వివాదం తలెత్తుతుండగా కేంద్ర మాధ్యమిక విద్యా మండలి (సీబీఎస్‌ఈ) కొత్త ఎత్తుగడతో ఆ భాషను ప్రతిష్ఠించదల్చుకున్నట్టు కనబడుతోంది. అందువల్లే శుక్రవారంనాటి ఆ సంస్థ మార్గదర్శకాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. జాతీయ విద్యావిధానం--2020కి అనుగుణంగా జారీ చేసినట్టు చెబుతున్న ఈ మార్గదర్శకాల ప్రకారం ఇకపై విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవడం తప్పనిసరి. అందులో ఒకటి విదేశీ భాష. మిగిలిన రెండూ 'స్థానిక భాషలు'. త్రిభాషా సూత్రంగా పిలిచే ఈ విధానం వాస్తవానికి కొఠారీ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా రూపొందిన జాతీయ విద్యావిధానం--1968 నాటిదే. కేంద్రంలో ఏ పార్టీ లేదా కూటమి అధికారంలో ఉన్నా ఏదోవంకన హిందీని తీసుకొచ్చే ప్రయత్నం చేయటం రివాజైంది. ఉభయ తెలుగు రాష్ట్రాలతోసహా చాలా రాష్ట్రాలు త్రిభాషా సూత్రాన్ని అనుసరిస్తున్నా, తమిళనాడు మాత్రం తమిళంతోపాటు ఇంగ్లిష్ బోధన ఉండే ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంది. విద్యార్థి దశలో వివిధ భాషలపట్ల ఆసక్తి, అనురక్తి పెంచి ప్రోత్సహించటంలో తప్పేం లేదు. కానీ ఆ వంకన ఒక భాష ఆధిపత్యాన్ని నెలకొల్పుదామనుకోవటమే సమస్య. ఇప్పటికైతే తల్లిదండ్రులు విద్యాసంవత్సరం మొదలై రెండునెలలు గడిచాక హఠాత్తుగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నారు. పునరాలోచన చేయకుంటే ఇది భాషా వివాదంగా మారినా మారొచ్చు. వచ్చే జూలైనుంచి అమల్లోకి రాబోతున్న ఈ విధానం సమస్యాత్మకమైనది. అన్నిటా ఇప్పటికే భాగంగా మారిన ఇంగ్లిష్‌ను ఇది 'విదేశీ భాష' గా గుర్తిస్తోంది. మన ప్రభుత్వాల ఉత్తరప్రత్యుత్తరాలు, జీవోలు, చట్టాలు... అన్నీ ఇంగ్లిష్‌లో ఉంటాయి. న్యాయస్థానాల్లో వాదప్రతివాదాలు మొదలుకొని తీర్పులవరకూ దాని వాడకం విస్తృతం. ఇక ఐఐటీ, ఐఐఎంలాంటి ఉన్నతశ్రేణి సంస్థల్లో చెప్పనవసరం లేదు. ఉన్నత చదువులకైనా, ఉద్యోగావకాశాలకైనా అదొక తప్పనిసరి అవసరం. ఈ దశలో ఇంగ్లిష్‌ను 'విదేశీభాష'గా గుర్తించటం వల్ల మన విద్యార్థులు జర్మన్, ఫ్రెంచ్, జాపనీస్, కొరియన్ వంటి భాషలు నేర్చు కొనే అవకాశాన్ని కోల్పోతారు. ప్రపంచవ్యాప్తంగావున్న తీవ్ర పోటీ పర్యవసానంగా ఉద్యో గార్థులు వారి వారి రంగాల్లో నైపుణ్యం సాధిస్తే సరిపోదు. ఇంటర్వ్యూల్లో దాన్ని సమర్థ వంతంగా వ్యక్తం చేయగలగాలి. ఏ ఉత్పత్తికైనా ప్రపంచవ్యాప్త మార్కెట్ ఏర్పడిన వర్తమానంలో ఇంగ్లిష్‌తోపాటు మరో విదేశీ భాష వస్తేనే ప్రాముఖ్యత. కానీ సీబీఎస్‌ఈ తీరుతో ఇంగ్లిష్ విడనాడితేనే మరో విదేశీ భాష సాధ్యం. ఉత్తరాదిన త్రిభాషా సూత్రం ఎంచక్కా అమలవుతోంది. వారు హిందీతోపాటు సంస్కృతాన్ని 'స్థానిక భాష'గా నేర్చుకుంటారు. 'విదేశీ భాష'గా ఇంగ్లిష్ ఉండనే ఉంది! దక్షిణాదిన మాత్రం స్థానిక భాషతోపాటు ఎంచుకోవటానికి హిందీ లేదా సంస్కృతం ఉంటాయి. సినిమాల ప్రభావంవల్ల సహజంగా అత్యధికులు హిందీని ఎంచుకుంటారు. దక్షిణాది రాష్ట్రాలు హిందీకి దాదాపు అలవాటుపడినట్టే... అటువైపువారు సైతం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, ఒరియావంటి భాషల్లో ఏదో ఒకటి నేర్చుకోవటం తప్పనిసరి చేస్తే వివక్ష కనబడేది కాదు. పైగా ఇటువైపువారికి ఉత్తరాదిన ఉద్యోగావ కాశాలు లభించేవి. ౦

కానీ ఆ పని చేయరు. తొమ్మిదో తరగతికి వర్తింపజేస్తూ తీసుకొచ్చిన ఈ నిర్ణయం తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తోంది. 6 నుంచి 8వ తరగతి వరకూ వేరే విధంగా చదివినవారు ఇప్పుడు హఠాత్తుగా సంస్కృతమో, హిందీయో నేర్చుకుతీరాలి. అసలు పాఠ్యపుస్తకాలే లేని ప్రస్తుత స్థితిలో, కీలక మలుపు అనదగిన పదో తరగతినాటికి పిల్లలంతా ఆ భాషల్లో ప్రావీణ్యత సాధించటం సాధ్యమేనా? ఇప్పటికే ఒక యూనిట్ టెస్ట్ కూడా పూర్తయింది. 'ప్రస్తుతానికి' తొమ్మిదో తరగతివారికి ఆరో తరగతి పాఠ్యపుస్తకం వినియోగించాలనీ, టీచర్లుండరు గనుక రిటైరైనవారి సేవలను వినియోగించుకోవాలనీ సీబీఎస్‌ఈ చెబుతోంది. 'ఎలా రాసినా...' ఆ మార్కుల్ని పట్టించుకోబోమన్న సన్నాయి నొక్కులు అదనం. కానీ అన్నిటా 90 శాతంపైగా సాధించిన విద్యార్థి మార్కుల జాబితాలో ఇదొక దిష్టిచుక్కగా మిగలదా? సీబీఎస్‌ఈ ఇంతకూ ఏం సాధించదల్చుకుంది? ఇప్పటికైనా తెలివి తెచ్చుకుని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.

# మోసకారితనం!

రైతే దేశానికి వెన్నెముక అని ఘనంగా ప్రసంగాలు దంచే మోడీ ప్రభుత్వం, ఆచరణలో అన్నదాతలను అడుగడుగునా ఆశాభంగానికి గురిచేస్తోంది. పెట్టుబడులు, ఎరువుల ధరలు ఏటేటా 20 -- 30 శాతానికి పైబడి పెరిగిపోతుంటే, కనీస మద్దతు ధరల ప్రకటన మాత్రం ఇంకా అరకొరగానే అఘోరిస్తోంది. బుధవారం నాడు కేంద్ర ప్రభుత్వం 13 రకాల పంటలకు ప్రకటించిన మద్దతు ధరలు కంటితుడుపు చర్య కన్నా అధ్వానం. వాస్తవ పరిస్థితుల పట్టింపు లేకుండానే ఏదో తూతూమంత్రపు తంతుగా ఉంది. రెండు వారాల క్రితం ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిన లెక్కలు తాజాగానే ఉన్నాయి. ఆ భారాన్ని తట్టుకునే స్థాయిలోనైనా పంటలకు కనీస మద్దతు లేకపోవటం రైతుల పట్ల పాలకుల నిర్లక్ష్యాన్ని, నిర్పూచీతనాన్ని తేటతెల్లం చేస్తోంది. 2026–27 సీజనుకు గానూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు క్షేత్రస్థాయి పరిశీలనను గానీ, రైతు సంఘాల విజ్ఞప్తులను గానీ కొంతమాత్రంగానైనా ప్రతిబింబించటం లేదు. గతేడాదితో పోలిస్తే ఎరువులు, పురుగుల మందుల ధరలు 30 శాతం దాకా పెరిగాయి. ట్రాక్టరు, ఇతర యంత్ర ఉపకరణాల నిర్వహణ వ్యయం, అద్దెలూ పెరిగాయి. త్వరలో డీజిలు ధర పెరగనుందన్న వార్తలు వస్తూనే ఉన్నాయి. అమెరికా సృష్టించిన యుద్ధ బీభత్సం ఇప్పటికే ఎరువులు, ఇతర సామగ్రి ప్రియం అయిపోవటానికి కారణమైంది. ఎల్ నినో పరిస్థితులు ఏర్పడి, ఈ ఏడాది వర్షపాతం తగిన స్థాయిలో ఉండకపోవొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రైతాంగం పట్ల ప్రేమ ఉన్న ఏ ప్రభుత్వమైనా ఏం చేయాలి? దేశంలో 60 శాతం గ్రామీణ ప్రాంతానికి ఆదరువుగా నిలుస్తున్న వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలవాలి. రైతుకు భరోసా ఇచ్చే సహాయ సహకారాల ప్రణాళికతో ముందుకు రావాలి. కానీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రైతులను మార్కెట్టుకు, పరిస్థితులకు వదిలేసి, చోద్యం చూస్తున్నాయి. కాబట్టే, ఇప్పటికే యుద్ధం కారణంగా నెలకొన్న పరిస్థితులకు వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోయి, మన రైతులు దారుణంగా నష్టపోయారు. దానికి ముందు అమెరికా విధించిన టారిఫ్‌లకూ అన్నదాతలు బలయ్యారు. అప్పుడూ, ఇప్పుడూ మోడీ




ప్రభుత్వం కళ్లప్పగించి చూస్తోంది తప్ప, రైతులను ఆదుకునే ఆచరణకు పూనుకోలేదు. అలాంటి స్పృహ కొంత ఉన్నా, క్వింటా ధాన్యానికి గతేడాది కన్నా రూ.72లు మాత్రమే పెంచి, చేతులు దులుపుకొని ఉండేది కాదు. మొక్కజొన్నకు రూ.10 లు, పెసలుకు రూ.12 లు మాత్రమే విదిల్చి ఉండేది కాదు. కొన్ని పంటల ధరలు వందల్లో పెంపు కనిపిస్తున్నా, పెరిగిన ఖర్చుతో పోలిస్తే మద్దతు అనేది ప్రహసనంగానే అనిపిస్తోంది. నిజానికి ఆహార పంటల సాగు చాలా కాలంగా సంక్షోభంలో ఉంది. స్వామినాథన్ కమిషన్ సూచించిన మద్దతు ధర ఫార్ములా సి2 ప్లస్ 50 శాతం అనేది అమలు చేస్తే కొంతలో కొంత ఊరట. రైతు వివిధ రూపాల్లో పెట్టిన పెట్టుబడిని, ఇంటిల్లిపాది శ్రమను సాగు వ్యయంగా లెక్కించి, దానికి 50 శాతం జోడించి– పంట ధర నిర్ణయించాలనేది ఈ ఫార్ములా సారాంశం! పాలకులు దీనిని పట్టించుకోకపోగా, సాగు భారాన్ని మరింత పెంచే చర్యలు చేపడుతున్నారు. గతేడాది మోడీ ప్రభుత్వం ఎరువుల సబ్సిడీకి బడ్జెట్లో కేటాయించిందే తక్కువ అనుకుంటే, ఆ తరువాత 16 వేల కోట్ల మేర నిధులకు కోత పెట్టింది. అలాగే, మద్దతు ధరల అమలుపై ఎలాంటి పర్యవేక్షణా చేపట్టకుండా మార్కెట్ శక్తుల ఇష్టానుసారానికి వదిలేస్తోంది. లోపభూయిష్టమైన, నిర్లక్ష్యపూరితమైన ఈ బాధ్యతారాహిత్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ స్వస్తి పలకాలి. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయోత్పత్తులకు పెద్దఎత్తున రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చి ముందుకు సాగుతుంటే, భారత రైతాంగానికి భారాల ముకుతాడు వేయటం దారుణం. దేశ సౌభాగ్యానికి, ఆరోగ్యానికి రైతు ఒక కీలకమైన పాత్రధారి అని గుర్తించి, వ్యవసాయ రంగాన్ని బలంగా నిలబెట్టటానికి చిత్తశుద్ధితో వ్యవహరించాలి. గట్టి చేతలు లేని ప్రతి వట్టి మాటా మోసకారితనంగానే మిగులుతుంది!

# లోపభూయిష్టం 'సర్'

దేశంలో వివాదాస్పదమై ఇంకా సుప్రీం కోర్టు ముందున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు మరో 16 రాష్ట్రాల్లో, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో చేపడతామన్న భారత ఎన్నికల సంఘం ప్రకటన ఆందోళన కలిగిస్తోంది. ఎస్ ఐ ఆర్ మూలంగా పశ్చిమ బెంగాల్ లో 90 లక్షల మంది ఓట్లు తొలగించారు. ఆ రాష్ట్ర ఎన్నికలపై ఎస్ ఐ ఆర్ ప్రభావం మెండుగా ఉందని లోకం కోడై కూసింది. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ జరిగిన 105 సీట్లలో బిజెపి గెలవగా వాటిలో 35 సీట్లలో ఎస్ ఐ ఆర్ తొలగించిన ఓట్ల కన్నా తక్కువ మార్జిన్ తో బిజెపి గెలిచింది. ఇప్పుడా సీట్లలో ఓడిన అభ్యర్థులు కోర్టులో కేసులు దాఖలు చేస్తున్నారని వార్తలొస్తున్నాయి. ఓటర్ల జాబితా అక్రమాల్లో ఎస్ ఐ ఆర్ ను కారణంగా చూపితే ఆ కేసుల్ని విచారిస్తామని గతంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తే ప్రకటించియున్నారు కూడా! ఎస్ ఐ ఆర్ అమలులో లోపాలున్నాయన్న విషయం బహిరంగ రహస్యం. సాక్షాత్తు సుప్రీంకోర్టు బెంగాల్ లో ఎస్ ఐ ఆర్ ట్రిబ్యునళ్లకు విచారణాధికారులుగా న్యాయాధికారులను నియమించింది. అంతకు ముందు ఎస్ ఐ ఆర్ అమలు చేసిన బీహార్, తమిళనాడు, కేరళం తదితర రాష్ట్రాల్లోనూ అక్రమాలు జరిగాయి. అటువంటి ఎస్ ఐ ఆర్ ను ఇప్పుడు మూడవ దశ పేరిట అమలుకు పూనుకోవడం దారుణం. అంతేగాక బెంగాల్ ఎన్నికల ప్రక్రియ ఎంతో లోపభూయిష్టంగా జరిగిందన్నది నగ్న సత్యం. ఆ రాష్ట్ర సి ఈ ఓ గా పని చేసిన పెద్దమనిషి బిజెపి అధికారానికి వచ్చాక అమాంతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావడం అందుకో తార్కాణం. అసలు ఈ ఎస్ ఐ ఆర్ ను ముందుకు తెచ్చిన ప్రస్తుత ఎన్నికల ప్రధాన కమిషనర్ పార్లమెంటులో అభిశంసనను సైతం ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఏ విధంగా చూసినా ఎస్ ఐ ఆర్ ఒక వివక్షా పూర్వక ప్రక్రియ. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ కీలకమైనది.

ఎన్నికలకు ప్రాతిపదిక ఓటరు జాబితా. అది లోపరహితంగా ఉంటేనే ఎన్నిక సక్రమం అవుతుంది. అలాగే ఎన్నికల నిర్వాహకులు




నిరపేక్షంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. కానీ బిజెపి అధికారానికి వచ్చాక మిగతా రాజ్యాంగ వ్యవస్థల మాదిరిగా ఎన్నికల కమిషన్ ను కూడా తమ పరివారంతో నింపేసుకున్నారు. ఆ క్రమంలోనే సిఈసి నియామకం కూడా! అసలు నియామక ప్రక్రియలోనే తిరకాసు ఉంది. గురువారం నాడు జరిగిన విచారణలో సాక్షాత్తూ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ దత్తా వ్యాఖ్యల్లోనూ అది దాగుంది. ప్రధాని అధ్యక్షతన గల ఎంపిక కమిటీలో తటస్థులు ఒక్కరైనా లేరన్న నగ్న సత్యాన్ని ఆయన ప్రస్తావించారు. దానికి సమాధానం ఇవ్వాల్సిన అటార్నీ జనరల్ సుప్రీం కోర్టు మరో పార్లమెంటు ఛాంబర్ కాలేదని అడ్డగోలు వాదనలు చేయడం విస్తుగొలుపుతోంది. మొదటి రెండు రౌండ్లలో తీవ్ర అవకతవకలు జరిగిన ఎస్ ఐ ఆర్ అమలును వెంటనే ఉపసంహరించాలి. ఇప్పటికే పలు ఆరోపణల్లో చిక్కుకొని సుప్రీం కోర్టు ఎదుట కేసు, పార్లమెంటు ముందు అభిశంసన పెండింగ్ లో ఉన్న సి ఈ సి కి మూడవ దశ ఎస్ ఐ ఆర్ ప్రకటించే నైతిక అధికారం కూడా లేదన్న పరిశీలకుల వ్యాఖ్యల్ని ఎవరూ కొట్టి పారెయ్యలేరు. ఇతర రాష్ట్రాలన్నిటి ఎస్ ఐ ఆర్ అమలు అనుభవమూ అవకతవకల మయమే కనుక తెలుగు రాష్ట్రాల్లో దాని అమలును నిలిపివేయాలి. బిజెపి యేతర రాజకీయ పార్టీలు ఈ లోపభూయిష్ట విధానాన్ని ప్రతిఘటించాలి. ప్రజాస్వామ్యానికి మూలమైన ఎన్నికల ప్రక్రియను తొత్తడం చేసే ఎస్ ఐ ఆర్ ను ప్రజలు వ్యతిరేకించాలి. ఆ దిశగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టాలి.

నేటి శుభోదయ

శుక్రవారం - 22 - మే - 2026

## పప్పు దినుసులను తిన్న తరువాత జీర్ణ సమస్యలు వస్తున్నాయా..
# అయితే వాటిని ఇలా తీసుకోండి..



పప్పులు భారతీయ ఆహారంలో కీలక భాగంగా ఉంటాయి. ఇవి ప్రోటీన్, ఫైబర్, అవసరమైన పోషకాలతో నిండి ఉండడంతో రోజువారీ భోజనంలో ఎక్కువగా వాడుతుంటారు. అయితే పప్పులు తిన్న తర్వాత కొందరికి పొట్ట ఉబ్బరం, బరువుగా అనిపించడం, గ్యాస్ వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. అయితే దీనికి పప్పులు కారణం కాకపోవచ్చని, వాటిని సరైన విధంగా సిద్ధం చేయకపోవడమే ప్రధాన కారణమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పప్పులు వండే ముందు నానబెట్టడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. అయితే అన్ని రకాల పప్పులకు ఒకే విధమైన నానబెట్టే సమయం సరిపోదని చెబుతున్నారు. ఏ పప్పును ఎంతసేపు నానబెట్టాలో తెలుసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు పొట్ట ఉబ్బరం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉందని వివరిస్తున్నారు.

### రాత్రంతా నానబెట్టడం మంచిది..

చిన్న పరిమాణంలో ఉండే పూర్తి గింజల పప్పులు ఇతర పెద్ద లెగ్యూమ్స్‌తో పోలిస్తే తేలికగా జీర్ణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని సుమారు 7 నుంచి 8 గంటలు, ముఖ్యంగా రాత్రంతా కొద్దిగా ఉప్పు వేసి నానబెట్టడం మంచిదని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పప్పులు మెత్తబడటంతో పాటు వండటానికి సులభమవుతాయి. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుందని చెబుతున్నారు. అలాగే రాజ్మా, శనగలు, చోలే వంటి పెద్ద లెగ్యూమ్స్‌కు మరింత సమయం అవసరమని చెబుతున్నారు. వీటి పై పొర గట్టిగా ఉండటంతో జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందువల్ల ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరం వంటి సమస్యలకు కారణమవుతాయని వివరిస్తున్నారు. కనీసం 10 నుంచి 12 గంటల పాటు రాత్రంతా నానబెట్టాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణానికి ఇబ్బంది కలిగించే కొన్ని సంయోగాలు తగ్గిపోతాయని అంటున్నారు.

### పొట్టు తీస్తే ఎక్కువ సేపు అవసరం లేదు..

అలాగే పొట్టు తీసిన రకాలైన కందిపప్పు, మినప పప్పు వంటి వాటికి ఎక్కువసేపు నానబెట్టాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. వీటిలో బయటి పొర లేకపోవడంతో ఇవి తేలికగా జీర్ణమవుతాయని పేర్కొంటున్నారు. సుమారు 4 నుంచి 5 గంటలు నానబెట్టడం సరిపోతుందని సూచిస్తున్నారు. పప్పులు నానబెట్టడం ఒక ఎంపిక కాదు, తప్పనిసరి అలవాటు కావాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటంతో పాటు గట్ ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలియజేస్తున్నారు. ఈ చిన్న అలవాటు వల్ల పొట్ట ఉబ్బరం తగ్గడం, పోషకాలు శరీరానికి మెరుగ్గా అందడం, భోజనం తిన్న తర్వాత తేలికగా అనిపించడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు. పప్పులు తిన్నప్పుడు జీర్ణ సమస్యలు వస్తున్నాయని భావించే వారు ముందుగా వాటిని నానబెట్టే విధానాన్ని పరిశీలించుకోవాలని చెబుతున్నారు.

# ప్రీడయాబెటిస్ ఉన్నవారికి విటమిన్ డి ఇస్తే మెరుగైన ఫలితాలు..




ప్రస్తుత కాలంలో భారతదేశంలో ప్రీడయాబెటిస్ సమస్య వేగంగా పెరుగుతోంది. ఐసీఎంఆర్-ఇండియాబ్ అధ్యయనం ప్రకారం దేశ జనాభాలో సుమారు 15.3 శాతం మంది ప్రీడయాబెటిస్‌తో బాధపడుతున్నారు. ఇది దాదాపు 13.6 కోట్ల మందికి సమానం. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఈ పరిస్థితి టైప్-2 డయాబెటిస్‌గా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధిక మోతాదులో విటమిన్-డి సప్లిమెంట్లు కొంతమందిలో డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయని తాజా అధ్యయనం వెల్లడించింది. ఈ పరిశోధనను అమెరికాలోని టఫ్ట్స్ యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించారు. అధ్యయన ఫలితాలు జామా నెట్‌వర్క్ ఓపెన్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

### రోజుకు ఎంత మోతాదులో ఇస్తే..

పరిశోధకులు ముందుగా నిర్వహించిన డి2డి ట్రయల్ డేటాను మళ్లీ విశ్లేషించారు. ఇందులో పాల్గొన్న పెద్దలకి రోజుకు 4,000 ఐయూ విటమిన్-డి లేదా ప్లాసీబోను సుమారు రెండున్నరేళ్ల పాటు ఇచ్చారు. మొదటి దశలో జరిగిన డి2డి అధ్యయనంలో పాల్గొన్నవారిలో డయాబెటిస్ ప్రమాదం తగ్గినట్టు స్పష్టమైన ఫలితాలు కనిపించలేదు. అయితే తాజా విశ్లేషణలో కొన్ని ప్రత్యేక జన్యు లక్షణాలు ఉన్నవారికి విటమిన్-డి వల్ల ప్రయోజనం కలిగినట్టు గుర్తించారు. ఈ పరిశోధనలో భాగంగా 2,098 మంది పాల్గొన్నవారి డీఎన్ఏ నమూనాలను పరీక్షించారు. ముఖ్యంగా విటమిన్-డి రిసెప్టర్ (వీడీఆర్) జీన్లలో ఉండే మూడు సాధారణ వేరియంట్లను పరిశీలించారు. రక్త పరీక్షల ద్వారా ఫాస్టింగ్ గ్లూకోజ్ 126 ఎంజీ/డీఎల్ కంటే ఎక్కువగా ఉండటం, రెండు గంటల తర్వాత గ్లూకోజ్ 200 ఎంజీ/డీఎల్ దాటడం లేదా హెచ్‌బీఏ1సీ 6.5 శాతానికి మించితే డయాబెటిస్‌గా నిర్ధారించారు. అధ్యయనం ప్రకారం వీడీఆర్ జీన్‌లో ఏపాల్ ప్రాంతంలో ఏసీ లేదా సీసీ రకాల వేరియంట్లు ఉన్నవారిలో విటమిన్-డి సప్లిమెంట్లు తీసుకున్నప్పుడు డయాబెటిస్ ప్రమాదం సుమారు 19 శాతం వరకు తగ్గినట్టు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 70 శాతం మందిలో ఈ వేరియంట్లు ఉండే అవకాశముందని పరిశోధకులు చెబుతున్నారు.


### అందరికీ వర్తించదు..

అయితే ఏఏ వేరియంట్ ఉన్నవారిలో మాత్రం ఈ ప్రయోజనం కనిపించలేదని వెల్లడించారు. విటమిన్-డి శరీరంలో ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాల్లో విటమిన్-డి రిసెప్టర్ ప్రోటీన్లు ఉంటాయి. ఇవి యాక్టివ్ విటమిన్-డితో కలిసి పనిచేస్తాయి. అయితే జీన్‌లలో ఉండే మార్పుల వల్ల ఈ ప్రక్రియ ప్రభావితం అవుతుందని పరిశోధకులు వివరిస్తున్నారు. అధ్యయనంలో ఉపయోగించిన 4,000 ఐయూ విటమిన్-డి మోతాదు సాధారణంగా సూచించే రోజువారీ 600 నుంచి 800 ఐయూ కంటే చాలా ఎక్కువ. అయినప్పటికీ ట్రయల్ సమయంలో తీవ్రమైన దుష్ప్రభావాలు కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు.

### వైద్యుల సలహా లేకుండా వద్దు..

అయితే వైద్యుల సలహా లేకుండా అధిక మోతాదులో విటమిన్-డి ని తీసుకోవద్దని హెచ్చరిస్తున్నారు. అధికంగా తీసుకుంటే విటమిన్-డి టాక్సిసిటీ ప్రమాదం ఉంటుందని సూచిస్తున్నారు. భవిష్యత్తులో ప్రీడయాబెటిస్ ఉన్నవారిలో ఎవరికి విటమిన్-డి సప్లిమెంట్లు ఎక్కువ ప్రయోజనం ఇస్తాయో జన్యు పరీక్షల ద్వారా ముందుగానే గుర్తించే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. ఇది వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా చికిత్సలు అందించే పర్సనలైజ్డ్ మెడిసిన్ దిశగా ఒక ముందడుగుగా భావిస్తున్నారు. అయితే నిపుణులు జీవనశైలినే అత్యంత కీలక అంశంగా పేర్కొంటున్నారు. సమతుల ఆహారం, క్రమమైన వ్యాయామం, యోగా, బరువు నియంత్రణ వంటి అలవాట్లు డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. విటమిన్-డి సప్లిమెంట్లు కొన్ని జన్యు లక్షణాలు ఉన్నవారికి అదనపు రక్షణగా ఉపయోగపడే అవకాశం ఉందని సూచిస్తున్నారు.

# కేక్‌ల మీద వాడే క్రీమ్ డెయిరీనా, నాన్-డెయిరీనా అని తెలుసుకోవడం ఎలా.. ఇలా చేస్తే చాలు..



పిల్లలతో పాటు పెద్దలు కూడా ఇష్టంగా తినే వాటిల్లో కేక్ ఒకటి. ప్రతి శుభకార్యంలో ఇప్పుడు కేక్ కట్టింగ్ తప్పనిసరైందని చెప్పవచ్చు. అయితే కేక్‌పై ఉండే క్రీమ్ నిజమైన డెయిరీ క్రీమా, లేక నాన్-డెయిరీ క్రీమా అనే సందేహం చాలా మందికి వస్తుంటుంది. బయటకు చూస్తే రెండూ ఒకేలా కనిపించినా, రుచి, టెక్స్చర్, తయారీ విధానం పరంగా ఇవి పూర్తిగా భిన్నమని ఫుడ్ నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా భారతీయ బేకరీల్లో ఎక్కువగా ఉపయోగించే నాన్-డెయిరీ క్రీమ్ గురించి తెలుసుకోవడం వినియోగదారులకు ఉపయోగకరమని సూచిస్తున్నారు. సాధారణంగా విప్డ్ డెయిరీ క్రీమ్ ఆవు పాలతో తయారవుతుంది. ఇందులో కనీసం 30 శాతం వరకు పాల కొవ్వు ఉంటుంది. ఈ ఫ్యాట్ కారణంగానే క్రీమ్‌కు మృదువైన టెక్స్చర్, క్రీమీ ఫీలింగ్ వస్తాయి. విప్ చేసినప్పుడు గాలిని పట్టుకుని లైట్‌గా, ఫ్లఫీగా మారుతుంది. బ్రాండెడ్ బేకరీల్లో కనిపించే సాఫ్ట్ క్రీమ్ కేక్‌లలో సాధారణంగా ఇలాంటి డెయిరీ క్రీమ్ ఉపయోగిస్తారు.


### తేడా ఏమిటి..

మరోవైపు నాన్-డెయిరీ క్రీమ్ పూర్తిగా వేరే ఉత్పత్తి. ఇది సాధారణంగా నీరు, హైడ్రోజనేటెడ్ వెజిటబుల్ ఆయిల్, కార్న్ సిరప్, స్టెబిలైజర్స్, ఎమల్సిఫైయర్స్ వంటి పదార్థాలతో తయారవుతుంది. ఇది డెయిరీ క్రీమ్‌లా కనిపించేందుకు ప్రత్యేకంగా తయారు చేస్తారు. అయితే ఇది సహజ పాల ఉత్పత్తి కాదని నిపుణులు వివరిస్తున్నారు. దేశంలో ఎక్కువ బేకరీలు నాన్-డెయిరీ క్రీమ్‌ను ఉపయోగించడానికి ప్రధాన కారణం వాతావరణమే. అధిక ఉష్ణోగ్రతల్లో డెయిరీ క్రీమ్ త్వరగా కరుగుతుంది. కానీ నాన్-డెయిరీ క్రీమ్ ఎక్కువసేపు ఆకారాన్ని నిలుపుకుంటుంది. కేక్ డెకరేషన్స్, డిజైన్స్ కూడా స్పష్టంగా కనిపిస్తాయి. డెలివరీ సమయంలో కూడా ఇది సులభంగా చెడిపోదు. కేక్‌పై ఉన్న క్రీమ్ ఏ రకమో కొన్ని లక్షణాల ద్వారా గుర్తించవచ్చని చెబుతున్నారు. డెయిరీ క్రీమ్ సాధారణంగా తేలికగా, మైల్డ్ స్వీట్‌గా ఉంటుంది. నోట్లో వేసుకున్న వెంటనే కరిగిపోతూ పాల రుచిని ఇస్తుంది. తిన్న తర్వాత ఆయిలీ ఫీలింగ్ ఉండదు. అదే నాన్-డెయిరీ క్రీమ్ అయితే ఎక్కువ తీపిగా ఉండటంతోపాటు కొంచెం ఆర్టిఫిషియల్ రుచి వస్తుంది. కొందరికి ఇది మైనం లాంటి లేదా ఆయిలీ ఫీలింగ్ ఇస్తుంది. తిన్న తర్వాత నాలుకపై కొద్దిసేపు కొవ్వు పొర ఉన్నట్టుగా అనిపిస్తుంది.

### రూపాన్ని చూసి చెప్పవచ్చు..

క్రీమ్ రూపాన్ని చూసి కూడా కొంతవరకు అంచనా వేయొచ్చని చెబుతున్నారు. డెయిరీ క్రీమ్ కొంచెం మ్యాట్ ఫినిష్‌లో కనిపిస్తుంది. పైపింగ్ డిజైన్లు సాఫ్ట్‌గా ఉంటాయి. నాన్-డెయిరీ క్రీమ్ మాత్రం ఎక్కువ గ్లోసీగా, ప్లాస్టిక్ లుక్‌తో కనిపిస్తుంది. కేక్‌పై డిజైన్లు కూడా చాలా షార్ప్‌గా, గట్టిగా కనిపిస్తాయి. చేతికి తగిలినప్పుడు కూడా తేడా తెలుస్తుంది. డెయిరీ క్రీమ్ శరీర వేడితో త్వరగా కరుగుతుంది. నాన్-డెయిరీ క్రీమ్ మాత్రం కొంత గట్టిగా, మైనంలా ఉండి త్వరగా కరగదు. ప్యాకేజ్డ్ కేక్‌లలో అయితే ఇన్‌గ్రిడియెంట్స్ లిస్ట్ చూసి తెలుసుకోవచ్చు. క్రీమ్, డెయిరీ క్రీమ్ వంటి పదాలు ఉంటే అది పాల ఆధారిత క్రీమ్ అయ్యే అవకాశం ఉంది. వెజిటబుల్ ఫ్యాట్, నాన్-డెయిరీ టాపింగ్, పామ్ ఆయిల్, స్టెబిలైజర్స్ వంటి పదాలు ఉంటే అది నాన్-డెయిరీ క్రీమ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. అయితే ఈ రెండింటిలో ఏదీ పూర్తిగా చెడు కాదు అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. డెయిరీ క్రీమ్ సహజమైన రుచి ఇస్తే, నాన్-డెయిరీ క్రీమ్ ఎక్కువ స్థిరత్వం కలిగి ఉంటుంది. ముఖ్యంగా లాక్టోజ్ అసహనం ఉన్నవారికి లేదా వెగన్ ఆహారం తీసుకునేవారికి నాన్-డెయిరీ క్రీమ్ ఉపయోగకరంగా ఉంటుంది. కేక్ కొనేటప్పుడు ఫ్రెష్ క్రీమ్ అంటే నిజంగా ఏ క్రీమ్ వాడుతున్నారో బేకరీని నేరుగా అడగడం మంచిది. రుచి, టెక్స్చర్, రూపం, లేబుల్ వంటి విషయాలను గమనిస్తే డెయిరీ, నాన్-డెయిరీ క్రీమ్‌ల మధ్య తేడాను సులభంగా గుర్తించవచ్చు.

## హార్మోన్ల సమస్యలు ఉన్న మహిళలు పాటించాల్సిన జాగ్రత్తలు,
# తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..!



నేటి తరుణంలో హార్మోన్ల అసమతుల్యతతో బాధపడే మహిళల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మారిన జీవన విధానం,ఆహారపు అలవాట్లే ఈ సమస్యకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. అయితే హార్మోన్ల అసమతుల్యత సమస్యలు ఎదుర్కొంటున్న చాలా మంది మహిళలు నేరుగా సప్లిమెంట్స్ లేదా హార్మోన్ బ్యాలెన్సింగ్ ఉత్పత్తులవైపు వెళ్లిపోతుంటారు. శరీరం ముందుగా సిద్ధంగా లేకపోతే అలాంటి ప్రయత్నాలు ప్రయోజనం ఇవ్వకపోగా సమస్యలను మరింత పెంచే అవకాశం ఉందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈస్ట్రోజెన్ అధిక స్థాయిలకు సంబంధించిన లక్షణాలను తగ్గించాలంటే ముందుగా కాలేయం (లివర్) పనితీరును మెరుగుపరచడం చాలా అవసరమని వారు సూచిస్తున్నారు. శరీరంలో ఈస్ట్రోజెన్‌ను ప్రాసెస్ చేసి బయటకు పంపే ప్రధాన బాధ్యత లివర్‌దే. మొదట లివర్ ఈస్ట్రోజెన్‌ను విచ్ఛిన్నం చేస్తుంది. తరువాత దానిని శరీరం నుంచి బయటకు వెళ్లేలా ప్యాక్ చేస్తుంది. ఈ ప్రక్రియ మందగిస్తే ఈస్ట్రోజెన్ పూర్తిగా బయటకు వెళ్లకుండా మళ్లీ శరీరంలోనే తిరుగుతుందని, దీనినే ఈస్ట్రోజెన్ డామినెన్స్ అంటారని నిపుణులు వివరిస్తున్నారు.

### ఫైబర్ సమృద్ధిగా అవసరం..

ఈ పరిస్థితిని సరిచేయడానికి ముందుగా గట్ హెల్త్‌పై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. రోజుకు 25 నుంచి 35 గ్రాముల ఫైబర్ తీసుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థను మెరుగుపరచవచ్చని చెబుతున్నారు. ఇందుకు అరటి పండ్లు, మునగ ఆకులు, మెంతులు, అవిసె గింజలు వంటి ఆహారాలు ఉపయోగపడతాయని పేర్కొంటున్నారు. అయితే శరీరం ఎంతవరకు ఫైబర్‌ను తట్టుకోగలదో దాన్ని బట్టి మోతాదును నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు. అలాగే పెరుగు, కాంజీ, ఇంట్లో తయారుచేసిన పచ్చళ్ళ వంటి ఫెర్మెంటెడ్ ఫుడ్స్ కూడా గట్ ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతున్నారు. గట్ ఆరోగ్యం మెరుగైన తర్వాత లివర్‌కు అవసరమైన పోషకాలను అందించడం ముఖ్యం. గుడ్లు, షిటాకే మష్రూమ్స్‌లో ఉండే కొలిన్ లివర్ పనితీరుకు సహాయపడుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు డిటాక్సిఫికేషన్ ప్రక్రియకు మద్దతిస్తాయి. ఆకుకూరలు, ఉడికించిన పప్పుల్లో ఉండే సహజ ఫోలేట్ కూడా ఉపయోగకరమని పేర్కొంటున్నారు. సన్‌ఫ్లవర్ గింజల్లో ఉండే విటమిన్ బి6 కూడా హార్మోన్ల సమతుల్యతకు తోడ్పడుతుందని చెబుతున్నారు.

### ఈస్ట్రోజెన్ ను మళ్లీ శోషించకూడదు..

అంతేకాకుండా శరీరంలో ఈస్ట్రోజెన్ మళ్లీ శోషించబడకుండా అడ్డుకోవడం కూడా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. నారింజ, యాపిల్ వంటి పండ్లలో ఉండే గ్లూకారిక్ యాసిడ్ ఈ ప్రక్రియలో సహాయపడుతుందని వెల్లడిస్తున్నారు. ఇది గట్‌లో ఉండే కొన్ని ఎంజైమ్స్‌ను అడ్డుకొని ఈస్ట్రోజెన్ మళ్లీ శరీరంలోకి వెళ్లకుండా సహాయపడుతుందని వివరిస్తున్నారు. ఇక ఈ అన్ని దశలను పాటించిన తరువాతే డిఐఎం సప్లిమెంట్స్ గురించి ఆలోచించాలని సూచిస్తున్నారు. డిఐఎం అనేది బ్రోకోలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి క్రూసిఫెరస్ కూరగాయల్లో ఉండే సంయోగం నుంచి ఉత్పత్తి అయ్యే పదార్థం. ఇది ఈస్ట్రోజెన్‌ను సురక్షిత మార్గంలో విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. అయితే గట్, లివర్, ఎలిమినేషన్ వ్యవస్థ సరిగా పనిచేయకముందే డిఐఎం తీసుకుంటే శరీరంలో ఇప్పటికే ఉన్న బ్లాకేజ్ మరింత పెరిగి లక్షణాలు తీవ్రమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

### డిఐఎం సప్లిమెంట్స్‌ను ఇలా తీసుకోవాలి..

అలాగే అవసరమైతే రోజుకు 1000 మిల్లీగ్రాముల డిఐఎంను కొవ్వు ఉన్న ఆహారంతో తీసుకోవచ్చని చెబుతున్నారు. అయితే అది కూడా శరీరం సిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. అప్పటికీ సమస్యలు కొనసాగితే హార్మోన్ మెటబాలిజం ఏ దశలో ఇబ్బంది పడుతోందో తెలుసుకోవడానికి ప్రత్యేక పరీక్షలు చేయించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే చాలా మందికి ఆ దశ అవసరం ఉండదని, ముందుగా గట్, లివర్ ఆరోగ్యం మెరుగుపడితేనే ఈస్ట్రోజెన్ సంబంధిత సమస్యల్లో మంచి మార్పు కనిపిస్తుందని వివరిస్తున్నారు. మలబద్ధకం ఉన్నవారిలో ఈ సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని కూడా నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరం నుంచి వ్యర్థాలు సక్రమంగా బయటకు వెళ్లకపోతే హార్మోన్ అసమతుల్యత ఎక్కువ కాలం కొనసాగవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## వేసవిలో పెరుగు, మజ్జిగను తీసుకుంటున్నారా..
# ఈ ముఖ్యమైన విషయాలను తెలుసుకోవాల్సిందే..





వేసవికాలంలో జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలు చాలామందిని ఇబ్బంది పెడుతుంటాయి. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఆకలి తగ్గడం, ఆమ్లత్వం పెరగడం, ఆహారం ఆలస్యంగా జీర్ణం కావడం వంటి సమస్యలు కనిపిస్తాయి. ఇలాంటి సమయంలో పెరుగు, మజ్జిగ వంటి సంప్రదాయ ఆహారాలు మళ్లీ ప్రాధాన్యం పొందుతున్నాయి. వేసవి కాలంలో చాలా మంది వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఇవి రెండూ శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా పేగు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే వేసవిలో పొట్టకు ఏది తేలికగా ఉంటుందనే విషయంలో చాలామందికి సందేహం ఉంటుంది. వేసవిలో అధిక వేడి కారణంగా శరీరంలోని మెటబాలిజం మందగిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జీర్ణక్రియకు అవసరమైన గ్యాస్ట్రిక్ ఎంజైమ్స్ పనితీరు తగ్గడంతో ఆహారం సరిగా జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. శరీరంలో నీటి కొరత కూడా పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెంచే ఫెర్మెంటెడ్ ఆహారాలను వేసవిలో ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

### పేగుల ఆరోగ్యానికి..

పెరుగును పాలలో లాక్టిక్ యాసిడ్ బ్యాక్టీరియా కలిపి తయారు చేస్తారు. ఈ ప్రక్రియ వల్ల ప్రోబయోటిక్స్ ఏర్పడి పేగు మైక్రోబయోమ్‌ను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పరిశోధనల ప్రకారం పెరుగు వంటి ఫెర్మెంటెడ్ పాల పదార్థాలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో, లాక్టోస్ జీర్ణం కావడంలో ఉపయోగపడతాయి. పెరుగులో ప్రోటీన్, కాల్షియం కూడా అధికంగా ఉండటంతో ఇది శరీరానికి పోషకాహారాన్ని అందిస్తుంది. అయితే పెరుగు మందంగా ఉండటంతో కొందరికి వేసవిలో పొట్ట భారంగా అనిపించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఆమ్లత్వం లేదా నెమ్మదైన జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ఇది కొంత ఇబ్బంది కలిగిస్తుంది.

### మజ్జిగ సహజ జీర్ణ టానిక్..

ఇక పెరుగును నీటితో పలుచగా చేసి మజ్జిగను తయారు చేస్తారు. ఇందులో జీలకర్ర, అల్లం, పుదీనా వంటి జీర్ణక్రియకు సహాయపడే పదార్థాలను కూడా కలుపుతారు. నీరు ఎక్కువగా ఉండటం వల్ల మజ్జిగ తేలికగా జీర్ణమవుతుంది. అలాగే పెరుగుతో పోలిస్తే కొవ్వు మోతాదు తక్కువగా ఉండటం కూడా దీనికి మరో ప్రయోజనం. ఆయుర్వేదంలో మజ్జిగను సహజ జీర్ణ టానిక్‌గా చెబుతారు. ఇది కడుపు ఉబ్బరం, అసౌకర్యం తగ్గించడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత మజ్జిగను తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు శరీరానికి తేమను అందించడంలో కూడా ఉపయోగపడుతుంది.

### మజ్జిగను మధ్యాహ్నం తీసుకోవాలి..

పెరుగు, మజ్జిగ రెండింటిలోనూ ప్రోబయోటిక్స్ ఉండటంతో పేగు ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే వేసవిలో శరీర వేడి అధికంగా ఉన్నప్పుడు తేలికపాటి ఫెర్మెంటెడ్ పానీయాలు పొట్టపై తక్కువ ఒత్తిడి కలిగిస్తాయి. అందుకే మధ్యాహ్న భోజనం తర్వాత మజ్జిగ తీసుకోవాలి. పోషకాహార నిపుణులు తెలిపిన ప్రకారం బలమైన జీర్ణక్రియ ఉన్నవారు పెరుగును మితంగా తీసుకోవచ్చు. ఇది శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడుతుంది. అయితే రోజువారీ హైడ్రేషన్, పొట్టకు తేలికైన జీర్ణక్రియ కోసం మజ్జిగ మంచి ఎంపికగా చెప్పవచ్చు. ముఖ్యంగా కారంగా లేదా భారంగా ఉన్న భోజనం తర్వాత మజ్జిగ తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.

### పుల్లగా ఉండొద్దు..

అయితే పెరుగు లేదా మజ్జిగ చాలా పుల్లగా మారకుండా తాజాగా తీసుకోవడం ముఖ్యం. అధికంగా పులిసిన పెరుగు, మజ్జిగ వేసవిలో ఆమ్లత్వాన్ని పెంచే అవకాశం ఉంటుంది. ఇంట్లో తాజాగా తయారు చేసిన వాటిని తీసుకుంటే ఆరోగ్యానికి మరింత మేలు జరుగుతుంది. వేసవిలో పొట్టకు తేలికగా జీర్ణమయ్యే ఎంపికగా మజ్జిగను చెప్పవచ్చు. అయినప్పటికీ పెరుగు కూడా సరైన మోతాదులో, సరైన సమయంలో తీసుకుంటే ఆరోగ్యానికి ఉపయోగకరమేనని నిపుణులు చెబుతున్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .